


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 11-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# అందాల అమరావతి

- మూడు రోజులపాటు సదస్సు
- వేదికగా సీకే కన్వెన్షన్ హాల్
- ఆధ్యాత్మికవేత్త సద్గురు జగ్గీవాసుదేవ్ జ్యోతి ప్రజ్వలన
- సదస్సుకు దేశ, విదేశీ ప్రతినిధుల హాజరు
- నోరూరించే సాంప్రదాయ వంటకాలు
- తన ప్రసంగంతో ఆకట్టుకున్న సీఎం చంద్రబాబు

మంగళగిరి: నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నడిబొడ్డున ఆనంద నగరాల సదస్సు ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా ఆతిథ్యమిస్తున్న ఈ సదస్సు మంగళవారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. మంగళగిరి ప్రాంతంలోని చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారి వెంబడి ఉన్న సీకే కన్వెన్షన్ హాల్ దీనికి వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆధ్యాత్మికవేత్త సద్గురు తరువాయి 7లో




# అత్యంత శక్తిమంతమైన రైలింజన్



- 12000 హార్స్‌పవర్ గల సామర్థ్యం
- దీని వేగం గంటకు 110 కి.మీ.
- రష్యా, చైనా, జర్మనీ, స్వీడన్ లాంటి దేశాల సరసన భారత్
- ప్రారంభించిన మోదీ
- స్వచ్ఛాగ్రహిలతో ప్రధాని మోదీ ప్రసంగం

మోతీహరి: ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేడు బిహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా దేశంలో అత్యంత శక్తిమంతమైన విద్యుత్ రైలింజన్‌ను ఆయన ప్రారంభించారు. 12000 హార్స్‌పవర్ సామర్థ్యం గల ఈ విద్యుత్ రైలింజన్ (ఎలక్ట్రిక్ లోకోమోటివ్) మాధేపురాలోని విద్యుత్ రైలింజన్ల తయారీ ఫ్యాక్టరీలో రూపొందించారు. దేశంలో అత్యంత శక్తిమంతమైన విద్యుత్ రైలింజన్ ఇదే. అంతకుముందు 6000 హార్స్‌పవర్ రైలింజన్ మాత్రమే ఉండేది.

ఈ రైలింజన్‌తో రష్యా, చైనా, జర్మనీ, స్వీడన్ లాంటి దేశాల సరసన భారత్ చేరింది. ఈ ఇంజిన్ గంటకు 110 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. వీటిని ఎక్కువగా బొగ్గు, ఇనుప ఖనిజాల రవాణాకు ఉపయోగిస్తారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత రైల్వే, ఫ్రాన్స్‌కు చెందిన అల్‌స్టామ్ సంస్థ సంయుక్తంగా మాధేపురాలో విద్యుత్ రైలింజన్ల తయారీ పరిశ్రమను ప్రారంభించింది. ఈ ఫ్యాక్టరీలో ఏడాదికి 110 రైలింజన్లు తయారుచేయవచ్చు. 11ఏళ్లలో 800 రైలింజన్ల తయారీ లక్ష్యంతో ఈ ఫ్యాక్టరీని ఏర్పాటుచేశారు. తాజా తరువాయి 7లో

# కూలీల దుర్మరణం

- మహారాష్ట్రలో
- ఘోర రోడ్డు ప్రమాదం
- రెయిలింగ్‌ను ఢీకొట్టిన ట్రక్కు
- 17 మంది కూలీల దుర్మరణం
- క్షతగాత్రులు
- ఆస్పత్రికి తరలింపు

ముంబయి: రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు వారివి. ఊరు గాని ఊరొచ్చి పొట్టకూటి కోసం కూలి పని చేసుకుంటున్న వారి జీవితాలను విధి వంచించింది. రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు ఎదురై కూలీల బతుకును చిదిమేసింది. 17 మందిని బలిగొంది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 17 మంది కూలీలు దుర్మరణం చెందారు.

ముంబయి- బెంగళూరు జాతీయ రహదారిపై నిర్మాణ కూలీలతో వెళ్తున్న ఓ ట్రక్కు ఈ ఉదయం 4.30గంటల ప్రాంతంలో సతారా జిల్లా సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఖాంబట్కీ ఘాట్ వద్ద మూల మలుపు తిరుగుతుండగా ట్రక్కు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ఘటనలో 17 మంది కూలీలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో 15 మంది గాయపడ్డారు. సమాచార మందుకున్న ఖండాలా పోలీసులు ఘటనాస్థలానికి తరువాయి 7లో



# బంగారు భారత్

## కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్‌కు మరో స్వర్ణం...

## భారత్‌కు మొత్తం 11 స్వర్ణాలు

గోల్డ్‌కోస్ట్: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగుతున్న 21వ కామన్వెల్త్ క్రీడా సంగ్రామంలో భారత షూటర్లు మరోసారి మెరిశారు. మంగళవారం జరిగిన మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో హీనా సిద్ధూ స్వర్ణ పతకం గెలుచుకుని సరికొత్త రికార్డు నెలకొల్పింది. తాజా కామన్వెల్త్ గేమ్స్‌లో హీనాకు ఇది రెండో పతకం కావడం విశేషం. ఆదివారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో ఈ యువ సంచలనం రజత పతకం సాధించిన సంగతి తెలిసిందే. తాజాగా 25 మీటర్ల పిస్టల్ విభాగంలో 38 పాయింట్ల స్కోరుతో సీడబ్ల్యూజీ ఫైనల్స్‌లో చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఎలెనా గలియాబోవిచ్ తరువాయి 7లో




# రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం



హైదరాబాద్: తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషనర్ నాగిరెడ్డి సమావేశం నిర్వహించారు. మాసబ్ ట్యాంక్‌లోని ఎన్నికల కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో తెరాస, కాంగ్రెస్, భాజపా, తెదేపా, సీపీఐ, సీపీఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీల నేతలు పాల్గొని తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను వ్యక్తం చేశారు.

పంచాయతీ ఎన్నికలను నూతన చట్టం ప్రకారం నిర్వహిస్తారా? లేకపోతే పాత చట్టం ప్రకారం నిర్వహిస్తారా? అని కమిషనర్ వద్ద రాజకీయ పార్టీలు ప్రస్తావించాయి. జులై లోపు తరువాయి 7లో

# 130వ రోజుకు చేరుకున్న పాదయాత్ర

- జననేత వైఎస్ జగన్‌తో అన్నాబత్తుని శివకుమార్, మేరుగ నాగార్జున
- 1700 కి.మీ. పాదయాత్ర పూర్తిచేసిన జననేత జగన్
- ఘనస్వాగతం పలికిన తెనాలి నియోజకవర్గ ప్రజలు
- ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కని నినదించిన యువత
- బహిరంగ సభలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగానికి విశేష స్పందన

అమరావతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర 130వ రోజు శనివారం తెనాలి నియోజక వర్గంలో జరిగింది. పార్టీ నియోజక వర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వ ర్యంలో ప్రజలు జననేతకు ఘన స్వాగతం పలికారు. నందివెలుగు శివకుమార్ ఆధ్వర్యంలో గజ, వృషభ, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికారు. సంగం జాగర్లమూడి పాస్టర్ రవి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో తరువాయి 7లో



## భక్తులకు మధురానుభూతి కలిగే విధంగా

# అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లు

- విఐపిలు, వీవీఐపీలకూ ప్రత్యేక దర్శన సమయాలు
- సామాన్య భక్తుల దర్శనానికే పెద్దపీట
- ఎండదెబ్బ తగలకుండా చలువపందిళ్లు, కార్పెట్లు ఏర్పాటు
- పోలీసు శాఖ, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేయాలి
- సమావేశంలో మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి



సింహాచలంః సింహగిరిపై వేంచేసియున్న సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం చందనోత్సవం ఈ నెల 18 బుధవారం నాడు జరగనున్న నేపథ్యంలో కొండపైన గల అతిధి గృహంలో మంత్రి గంటా శ్రీవాసరావు దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ , జిల్లా ఇంచార్జి కలెక్టర్ జి సృజన, జీవీఎంసీ కమీషనర్ హరినారాయణ, ఏసీపీ రవికుమార్ మూర్తి, రెవిన్యూ మరియు ఇతర శాఖ అధికారులతో చందనోత్సవం ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష అనంతరం మంత్రి గంటా మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వేయికళ్లతో ఎదురుచూస్తున్న చందనోత్సవం 18న జరుగనున్నది అని అప్పన్నకు జరుగు ఉత్సవాలలో గిరిప్రదిక్షణ ముక్కోటి ఏకాదశి కళ్యాణోత్సవంతో పాటుగా అత్యంత ప్రాధాన్యత ఈ ఉత్సవానికి కలదు. అప్పన్న 364 రోజులు చందనంతో పూతపూయబడి సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే నిజరూప దర్శనం ఇస్తారు గనుక భక్తులు అత్యంతప్రాధాన్యం ఇస్తారు అని, కనుక భక్తులు విశాఖ ఉత్తరాంధ్ర ఒరిస్సా ఛత్తీస్గఢ్ వెస్టబెంగాళ్ ఇతర సుదూరప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, గత అనుభవాలను దృష్ట్యా 2 లక్షల పైన భక్తులు వచ్చారని 2018లో అంతకుమించి వస్తారని వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సామాన్య భక్తులకు దర్శనభాగ్యం కల్పించటమే ధ్యేయంగా దర్శనం చేసుకున్న ప్రతిభక్తుడు మంచి మధురానుభూతి పొందే విదంగా లక్ష్యంగా ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. సామాన్యభక్తులకు పెద్దపీట వేయాలని దేవస్థానం ఈ ఓ మరియు ఇతర శాఖ అధికారులకు ఆదేశించామని అంతేకాకుండా ప్రోటోకాల్ వి ఐ పి , వివిఐపి లు కుడా ఉత్సవానికి వస్తారని వాళ్ళు కూడా సామాన్య భక్తునికి ఇబ్బంది కలగకుండా వాళ్లు సహకరించాలని సామాన్య భక్తులు ఎన్నో సుదూర ప్రాంతాలనుంచి ఎన్నో యిబ్బందులు పడి వస్తారు కనుక వారికి ఇబ్బంది కలిగించొద్దని అన్నారు. అంతేకాక 2016 నుంచి తరువాయి 7లో



# వైకుంఠనారాయణునికి పంచామృతాభిషేకాలు



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనారాయణునికి పంచామృతాభిషేకాలు గావించారు. శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం దేవాలయం అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ అర్చకులు హర్ష, అనిల్‌లు వైకుంఠనారాయణునికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్ సి ఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, ఆలయం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**శ్రీనివాసునికి పంచామృతాభిషేకం**

ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో గల అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకాలు గావించారు. మంగళవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహాచార్యులు, చామర్తి రమేష్‌ల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీనివాసునికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రకాష్, సతీష్, భక్తులు పాల్గొన్నారు.

# మత్స్యవేటపై నిషేదం

విజయనగరం: సముద్ర సంపద అయిన చేపలు, రొయ్యల సంతానోత్పత్తి సమయంలో ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు మెకనైజడ్, మరియు మోటారు బోట్లతో సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని జిల్లా కలక్టర్ వివేక్‌యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటిని వినియోగించకుండా వేటకు వెళ్ళేవారికి ఈ నిషేదం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. తల్లిచేపల, రొయ్యలను ఈ సీజన్‌లో రక్షించాలని తద్వారా మత్స్య సంపదలో సుస్థిరత సాధించవచ్చని ఆయన తెలిపారు.

నిషేదం ఉల్లఘించినవారిపై రాష్ట్ర సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ 1995 చట్టం ప్రకారం శిక్షార్హులని తెలిపారు. నిషేదం అతిక్రమించిన వారి బోట్లను, బోట్లలోని మత్స్య సంపదను స్వాధీనపరుచుకోవడమేకాక, జరిమానా కూడా విధిస్తారని పేర్కొన్నారు. డీజల్ ఆయిల్‌పై వారికి రాయితీ కూడా తొలగించటం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ 61 రోజుల్లో జీవనభృతి కోసం 4 వేల రూపాయలను చెల్లించటం జరుగుతుందని తెలిపారు. ఈ నిషేద అమలులో మత్స్యఆఖతో పాటు, కోస్టల్‌గార్డ్ సెక్యూరిటీ, నేవీ అధికారులు కూడా పాల్గొంటారని వివరించారు.

# వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి**

విజయనగరం: వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజశిఖామణి అన్నారు. ఉడాకాలనీ ఫేజ్-2లో గల షిర్డీసాయినాధుని దేవాలయంలో ఎలయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్యశిభిరంలో పాల్గొని మాట్లాడుతూ వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయని, పెద్ద వయసు గల వారు గొడుగులు వాడాలని, తెలుపు రంగు గల పలుచటి దుస్తులు ధరించాలని అన్నారు. ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ గాడి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజు కలిపిన నీరు తీసుకోవాలని, మంచినీరు ఎక్కువగా తాగాలని అన్నారు. ఈ సందర్భంగా వడ దెబ్బ తగల కుండా ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, కేబినెట్ సెక్రటరీ పిన్నింటి సూర్యనారాయణ, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి, దేవాలయం కమిటీ సభ్యులు రమణమూర్తి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం

**వైయస్ఆర్‌సీపీ జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం**




అచ్యుతాపురం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వైయస్ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైయస్ఆర్‌సీపీ జిల్లా రూరల్ యువజన అధ్యక్షులు లాలం రాంబాబు (రాము) అన్నారు. మంగళవారం మండల కేంద్ర మైన అచ్యుతాపురంలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో పార్టీ ఎంపీలు చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు మద్ధతుగా యలమంచిలి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న లాలం మాట్లాడుతూ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్‌ను కేంద్రం వద్ద తాకట్టు పెట్టిన చంద్రబాబు చరిత్రహీనుడుగా మిగిలి పోతారన్నారు. చేతనైతే టీడీపీ ఎంపీల చేత రాజీనామా చేయించాలన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి వస్తుందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. ఈ ర్యాలీలో వైకాపా నాయకులు చోడిపల్లి అప్పారావు, చేపల వెంకటరమణ, మేరుగు అప్పలనాయుడుతో పాటు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్రి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

**- సాయిదత్తా లోకేశ్వరానంద**

విశాఖపట్నం సమరశత సేవా ఫౌండేషన్ విశాఖపట్నం జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో సీతమ్మధారలో గల శ్రీకృష్ణ మందిర ప్రాంగణంలో జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి సాయిదత్త మానస పీఠం పీఠాధిపతి పూజ్యశ్రీ సాయిదత్త లోకేశ్వరానంద జ్యోతిని వెలిగించి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన విచ్చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ హిందూ ధర్మాన్ని పర్యవేక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మన భారతదేశ సనాతన ధర్మాన్ని విడనాడకూడదన్నారు. హిందువుగా జీవించడం లో ఉన్న ఆనందం ఎక్కడా లేదని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ రామకృష్ణ మిషన్ స్వామిజీ పూజ్యశ్రీ స్వామి యోగీసానంద మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన ఘనత స్వామి వివేకానందునికే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ వివేకానందుని ఆదర్శంగా తీసుకొని భారతీయ ఆధ్యాత్మిక సాంప్రదాయ వైభవానికి సనాతన ధర్మానికి విశేషంగా కృషి చేయాలన్నారు. సభాధ్యక్షుడిగా తిరుమల తిరుపతి దేవస్థానములు విశాఖ జిల్లా ధార్మిక మండలి ఉపాధ్యక్షులు జి.రామకృష్ణప్రసాద్ వ్యవహరించగా ఓలేటి సత్యనారాయణ,



టి.విష్ణు, సరగడం సత్యనారాయణ, మామిడి మోహనరావు, ఇందిర, పోతు రంగరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సమరసత సేవా ఫౌండేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఎల్.ఎస్.ఎన్.మూర్తి, రేజేటి నర్సింహాచార్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, గరిమెళ్ల రాధాకృష్ణ మరియు 28 మండలాలకు సంబంధించిన కార్యకర్తలు ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా అర్చక శిక్షణ పొందిన 12 మంది అర్చకులు, విశాఖ జిల్లా స్థాయి కో-ఆర్డినేటర్ ఎల్.ఎస్.ఎన్. మూర్తి, అధిక సంఖ్యలో సమరసత సేవా ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా దీక్షలకు ఎమ్మెల్సీ సంఘీభావం



విజయనగరం : ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ప్రత్యేక హెూదా కోసం చేస్తున్న రీలే నిరాహార దీక్షలకు ఎమ్మెల్సీ కోలగట్ల వీరభద్రస్వామి సంఘీభావం తెలియ జేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ బిజెపి, టిడిపి ప్రభుత్వాలు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసాయన్నారు. ప్రత్యేక హెూదా వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పైడిరాజు, శివరామప్రసాద్, జామి గురునాథ్, మహేష్‌రెడ్డి, బొడ్డురు లక్ష్మణరావు, బందరి గోవిందరావు, శిర ప్రసాదరావు, నగర పాలక అధ్యక్షులు ఆశపు వేణు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, సీనియర్ కౌన్సిలర్ ఎస్.వి.వి.రాజేష్, జిల్లా పార్టీ నాయకులు యడ్ల రమణమూర్తి, పిళ్ల విజయకుమార్, సంగంరెడ్డి బంగారునాయుడు, బొద్దన అప్పారావు, అవనాపు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ

**జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్**



విజయనగరం : నిరుద్యోగ యువతకు సాంకేతిక, స్వయం ఉపాధి, నైపుణ్య రంగాల్లో శిక్షణ అందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో డిఆర్‌డిఎ, ఎస్‌బిఐ ఆర్ సెట్, భాగస్వామ్య శిక్షణ సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకంలో పెద్ద ఎత్తున శిక్షణ అందించాలని సూచించారు. మహిళా ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో శిక్షణకు వినియోగించాలని సూచించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పరిధిలో గ్రామాల్లోని యువతకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. యువతీయువకులకు శిక్షణ అందించడానికి దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన నిధులు చాలకపోతే అదనపు నిధులు అందిస్తామని చెప్పారు. హెూటల్స్‌లో పనిచేస్తున్న యువతకు మెరుగైన శిక్షణ అందించాలని స్పష్టం చేశారు. సెట్విజ్ ద్వారా రిటైల్, టెక్స్‌టైల్ రంగాల్లో శిక్షణివ్వాలని స్పష్టం చేశారు. ఇండియన్ రైల్వేలో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేశారని, అర్హులైన యువతకు శిక్షణ అందించాలన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, మెప్మా ద్వారా శిక్షణ అందించి ఉపాధి కల్పించాలని చెప్పారు. జిల్లా నుండి అనంతపురం రక్షా అకాడమీలో శిక్షణ పొందడానికి అర్హులైన యువతను ఎంపిక చేసి పంపించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి సుబ్బారావు, మెప్మా పిడి లక్ష్మునాయుడు, సెట్విజ్ సిఇఓ ఎం.సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఎడి నాగమణి, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ తదితర శిక్షా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## సామాజిక మాధ్యమాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**- మల్కాపురం సి ఐ కేశవరావు**



గాజువాక: సామాజిక మాధ్యమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని మల్కాపురం పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇ.కేశవరావు పేర్కొన్నారు. మల్కాపురం శాఖాగ్రంథాలయంలో అసోషియోషన్ ఆఫ్ షోషల్ మీడియా ప్రొఫెషనల్స్, గ్రంథాలయాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం "సామాజిక మాధ్య మాలు-లాభనష్టాలు" అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక సదస్సులో కేశవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్ఫూర్తిదాయకమైన అంశాలనే సామాజిక మాధ్యమాలలో యువత ఒకరికొకరు పంపుకోవాలని, నేరపూరిత, అశ్లీల అంశాలు జోలికి పోకూడదని సూచించారు. మన భావాలకు, లక్ష్యాలకు అనుకూలంగా దగ్గరగా ఉన్నవారినే మన స్నేహితులుగా సామాజిక మాధ్యమాలలో ఎంచుకోవాలని, అందరితో అన్ని విషయాలు చెప్పుకోవలసిన అవసరము లేదని అన్నారు.

సామాజిక మాధ్యమాలను ఉపయోగించి ఏమి చేయాలో, ఏమి చేయకూడదో క్షుణ్ణంగా వివరించారు. సైబర్ నేరాలకు పాల్పడకూడదని, ఇది చట్టరీత్యానేరమని అన్నారు. అనంతరం మల్కా పురం సి.ఐ. కేశవరావు, సిటీ గ్రంథాలయాధికారి డి.మురళీధర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.వియస్ క్రిష్ణా కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ సెంటర్ గ్రంథాలయాధికారి డా. మురళీధర్, ప్రముఖ పాత్రికేయులు పి.హరీష్, షోషల్ మీడియా ప్రోఫెషనల్స్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎల్.వి.శేషగిరిరావు, షిప్‌యార్డు రచయితల సంఘం అధ్యక్షులు జి.కె.విశ్వనాధరాజు, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, సెయింట్ ఆన్స్ లెక్చర్, జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ విధ్యార్థినిలు, గ్రంథాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## *2వ వార్డులో సంకల్ప శ్రీరామదండు సేవా సంఘం ఏర్పాటు*

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలోని 2వ వార్డులో సంకల్ప శ్రీరామదండు సేవ సంఘాన్ని మంగళవారం ఎస్‌విడిఎస్ సంస్థ సమన్వయకర్త వి.కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వి.కృష్ణ మాట్లాడుతూ ఈ సంఘం ద్వారా వార్డు పరిశుభ్రంగా ఉంచేందుకు, ప్రతీ ఇంటి వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చే విధంగా అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాల సమాచారం తెలుసుకొని ప్రజలకు తెలియపర్చడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా యువతీ, యువకులకు శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకావాలు కల్పించడం, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటేలా అవగాహన, ఆహార వ్యర్థాల నియంత్రణపై అవగాహన, వర్షపు నీటి వినియోగం, ఇంకుడు గుంతలు తవ్వకంపై అవగాహన, పురసేవ యాప్, వెబ్‌సైట్ వెబ్ పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తేవడం పట్టణ పౌర అవసరాలు తీర్చే వేదికగా అభివృద్ధి చేయడమే సంఘం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అనంతరం వార్డుకు కమిటీలను వేశారు. సంఘం అధ్యక్షులుగా లాలం మురళీకృష్ణ, సంఘం ఉపాధ్యక్షులుగా పెదిరెడ్ల సత్యనారాయణ, సెక్రటరీగా జెట్టి శంకరరావు, జాయింట్ సెక్రటరీగా కొప్పుజి వరహాలు, కోశాధికారి గోర్లి సత్యనారాయణ, మెంబరుగా కాళ్ల శ్రీరామ్మూర్తి, బోలిశెట్టి రాజేశ్వరి, నల్లా వరలక్ష్మి, పంచాడ సుధాకర్, లెక్కల అప్పారావులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ లాలం వరహాలమ్మ ఉన్నారు.

# సర్ సి.వై.చింతామణి సేవలు శ్లాఘనీయం

**ఏపియుడబ్ల్యుజె. నివాళి**



విజయనగరం : సర్ సి.వై.చింతామణి సేవలు శ్లాఘనీయమని పాత్రికేయుల్లో దిశ..నిర్దేశితులని ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యులు దిమిలి అచ్యుతరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ సమీపాన అంబటిసత్రం జంక్షన్ ఏపియుడబ్ల్యుజె నిర్మించిన సర్,సి.వై. చింతామణి 138వ జయంతి సందర్భంగా వారి శిలావిగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సి.వై.చింతామణి జయంతి..వర్ధంతి కార్యక్రమాలను ఏపియుడబ్ల్యుజె క్రమం తప్పకుండా ప్రతీ ఏటా నిర్వహిస్తున్నాదని...భావితరాలకు ఆదర్శవంతంగా వారి సేవలను తెలియజేస్తూ వ్యాసరచన. వక్తృత్వపోటీలను గతంలో నిర్వహించామని అన్నారు.

వారు రాజకీయ రంగంలో కూడా తమ నిర్దిష్టమైన భావాలను విడిచిపెట్టకుండా ఎందరికో ఆదర్శప్రాయులైయ్యారని ఇకపై ప్రభుత్వం కూడా చింతామణిపై కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ఏపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు వి.మహాపాత్రో మాట్లాడుతూ సి.వై.చింతామణి పేరిట ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులను ప్రభుత్వం ప్రకటించి ఉత్తమ జర్నలిస్టులకు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం.హరీష్ కుమార్, యూనియన్ నాయకులు శివప్రసాద్, సముద్రాల నాగరాజు, ఎం.విజయ భాస్కర్, పంచాది అప్పారావు, ఎలిశెట్టి సురేష్, వేదుల సత్యనారాయణ,ఎం.సీతారాం, వేదుల సత్యనారాయణ, ఆర్.సి.ఎం.చౌదరి, మంత్రిప్రగడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రత్యేక వేసవిశిబిరాలు

గొలుగొండ : మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో ఈ నెల 25వ తేదీ నుండి విద్యార్థులకు ప్రత్యేక వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లుగా గ్రంథాలయాధికారి ఎస్.వరలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25 నుండి గ్రంథాలయంలో 5 నుంచి 15 సంవత్సరాలు మధ్య ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థులందరికీ ఈ వేసవి శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. జూన్ 7వ తేదీ వరకు జరిగే ఈ శిబిరంలో చదవడం, కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, పెయింటింగ్, మ్యూజిక్, డ్యాన్స్, గెస్ట్‌లెక్చర్ వంటి అంశాలపై అవగాహన కల్పించి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు, వాలంటీర్లు ప్రచారం చేసి విద్యార్థులు పాల్గనేటట్లు చూడాలన్నారు. జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ శిబిరం జూన్ 7వ తేదీ నుంచి ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కొనసాగుతుందన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని, శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మురుగునీరు, వర్షం నీరు కాల్వలు, గెడ్డలు
# పైకి పొంగకుండా చూడండి

**నాలుగవ జోన్ 35వ వార్డు కస్తూరినగర్‌లో పర్యటన**
**కాలువలు, గెడ్డలలో చెత్త వేయకుండా ప్రజలు చైతన్యవంతం కావాలి**
**గ్రేటింగ్ ద్వారా చెత్తను నియంత్రించండి**
**కస్తూరినగర్-2 డ్రెయిన్లకు మరమ్మతులు చేయండి**
**పూడికతీతను పర్యవేక్షించిన కమిషనర్**





విశాఖ సిటీ: మురుగునీరు, వర్షంనీరు కాల్వలు, గెడ్డలు పైకి పొంగకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్రపర్యటనలో భాగంగా మంగళవారం ఆయన నాలుగవ జోన్ 35వ వార్డు కస్తూరినగర్, కైలాసపురంలో పూడుకు పోయిన గెడ్డలను పరిశీలించి పర్యవేక్షించారు. ఇటీవల వర్షాలకు కైలాసపురంలోని కస్తూరినగర్-1, కస్తూరినగర్-2 ప్రాంతంలో గెడ్డలు చెత్తతో పూడుకుపోయి ఇళ్ళలోకి మురుగునీరు ప్రవహించడం వలన స్థానికులు ఇబ్బందులను తెలుసుకొన్నారు. గెడ్డపూడిక, కల్వర్టుల వద్ద ఏర్పడిన పూడికలను తక్షణం తొలగించాలని సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్‌ను ఆదేశించారు. అదేవిదంగా ప్రజలు గెడ్డలు కాల్వలలో చెత్తను వేయడం వలన పూడుకుపోతున్నాయని, చెత్తను కాల్వలు, గెడ్డలలో ప్రజలు వేయకుండా చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. గెడ్డలు, కాల్వలు పూడుకుపోవడం వలన ఇబ్బందు లెదురవుతున్నట్లు స్థానికులు పేర్కొనగాచెత్తను కాల్వల్లో వేయరాదని హితవు పలికారు. అదేవిధంగా గెడ్డ, గెడ్డకు సంబంధించిన కల్వర్టులను పరిశీలించి చెత్తను తరలించాలని ఆదేశించారు. కాల్వలు,గెడ్డలకు గ్రేటింగ్ ఏర్పాటు చేయడం వలన చెత్తను నిరోధించి మురుగు ప్రవాహంనకు ఆటంకం లేకుండా చూడాలని ఇ.ఇ నరశింహారావును ఆదేశించారు. తదుపరి కస్తూరినగర్-2 గెడ్డలు, కల్వర్టులు, కాలువలను పరిశిలించి పలు సూచనలు చేశారు. గెడ్డ పూడికతీత పనులను స్వయంగా పర్యవేక్షించారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ యస్.రమణమూర్తి, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, ఏసిపి మదుసూదన్, ఇ.ఇ నరశింహారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి నీటి కొరత తీర్చండి

## గాంధీ విగ్రహం వద్ద ధర్నా - పరిశ్రమలకు నీటి ఇబ్బంది లేకుండా చేయాలి
## నగర బిజెపి అధ్యక్షుడు నాగేంద్ర



విశాఖ సిటీః వర్షాలు సక్రమంగా లేని కారణంగా నగర వాసులంతా తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని, కావున సంబంధిత ప్రాజెక్టుల ద్వారా విశాఖ నగరాన్ని అనుసంధానం చేస్తూ నగర ప్రజల దాహార్తిని తీర్చాలని భారతీయ జనతా పార్టీ నగర శాఖ అధ్యక్షుడు వి. నాగేంద్ర కోరుతున్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ నగర శాఖ ఆధ్వర్యంలో జివిఎంసి కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద విశాఖలో నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నగర బిజెపి అధ్యక్షుడు వీ నాగేంద్ర బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ నగరానికి ప్రస్తుతం నీటి సరఫరా చేస్తున్న రైవాడ, తాటిపూడి, మేఘాద్రి గెడ్డ, ఏలేరు, ముడసరలోవ, గంభీరం, గోస్తనీ లాంటి ప్రాజెక్టులన్నీ కూడా వర్షాధార ప్రాజెక్టులు. విశాఖ నగరానికి, త్రాగు మరియు పరిశ్రమలకు ప్రతీరోజు 150ఎంజి 2 నీరు అవసరం ఉన్నది. వర్షాలు లేని కారణంగా పై ప్రాజెక్టులనుండి 50 శాతం కూడా నీరు సరఫరా కాని పరిస్థితి విశాఖ నగరంలో వున్నది. విశాఖ నగరం ఎదుర్కొంటున్న నీటి ఎద్దడిని నివారించడానికి పట్టిసీమ ప్రాజెక్ట్‌తో పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని తరలించినట్లే, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా 2017 సెప్టెంబర్ నాటికి విశాఖ నగరానికి నీరు సరఫరా చేసి నగరానికి నీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ప్రజలకు మాట ఇచ్చింది. కానీ పురుషోత్తపట్నం ద్వారా విశాఖ నగరానికి నీరు ఎప్పుడు సరఫరా అవుతుందో తెలియని పరిస్థితి. కావున పురుషోత్తపట్నం ఎత్తిపోతల పనులు సత్వరమే పూర్తి చేసి విశాఖపట్నం నగరానికి త్రాగు మరియు పారిశ్రామిక అవసరాలకు తగినంత నీరు వెంటనే సరఫరా చేసి విశాఖ నగర నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మరియు విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలను గత ఆరు సంవత్సరాలుగా నిర్వహించకపోవడాన్ని, ముఖ్యమంత్రి ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఆ తరువాత గాంధీ విగ్రహం నుండి ర్యాలీగా మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లి రత్నకుమారి, బుద్ధా లక్ష్మీ నారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు అప్పలకొండ యాదవ్, వీ రవీంద్ర రెడ్డి, కేశవకాంత్, నగర ఉపాధ్యక్షుడు దుర్గరాజు, నగర కార్యదర్శి వరలక్ష్మి, దామోదర్ యాదవ్, రవి కుమార్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు కోరాడ అప్పారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు సుజాత పార్లమెంట్ కన్వీనర్ జిసి నాయుడు, ఎస్సీ మోర్చా నగర అధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రమ్మ అమ్మవారి పండగ గోడపత్రిక ఆవిష్కరణ



యలమంచిలిః శ్రీ శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు, చారిత్రాత్మక యలమంచిలి నగరంలో ఈ నెల 19 నుండి నెల రోజులు పాటు జరుగుతాయి. ముఖ్యంగా 19 రాత్రి 12 గంటల సమయంలో అమ్మవారు ప్రత్యక్ష దర్శనం ఇస్తారు. పై కార్యక్రమానికి సంబంధించి మంగళవారం యలమంచిలి ఎం.ఎల్.ఏ, టీడీపి జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు ఆయన నివాసంలో గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ ధర్మకర్త కొరిమిల్లి సుబ్బారావు, కమిటీ మెంబెర్స్ వాడ్రేవు రామచంద్రరావు, శ్రీనివాస చక్రవర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉపకులపతిచే నన్నయ సెట్-2018 ప్రకటన విడుదల




విశాఖపట్నంః ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (నన్నయ సెట్-2018)కి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌తో పాటు ఉభయ గోదావరి జిల్లాలలోని అనుబంధ కళాశాలలలోను మరియు కాకినాడ, తాడేపల్లిగూడెంలలో గల పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెంటర్‌లలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయాలనుకునే విద్యార్దులకు నన్నయ సెట్ - 2018 ప్రణాళికను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు విడుదల చేశారు. అర్హత కలిగి, ఆశక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్లను సందర్శించి, ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ విదానంలో తలెత్తిన సమస్యలను ఏమైనా ఉంటె వాటిని ఏప్రిల్ 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 24వ తేదీ ల మద్య పరిష్కరిస్తామన్నారు. విద్యార్థికి వచ్చిన ర్యాంక్ ఆధారముగా ఆయా కళాశాలలలో సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ప్రవేశం పొందే సమయంలో కౌన్సిలింగ్ సెంటర్ల దగ్గర విద్యార్దుల ఒరిజినల్ సర్టిఫికేట్లను పరిశీలించడం జరుగుతుందన్నారు.

## విశాఖ ఏజెన్సీలో విజృంభిస్తున్న ఆంత్రాక్స్ మహమ్మారి

**జిల్లా అధికార యంత్రంగా వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి**
**సిపియం డిమాండ్**



విశాఖపట్నంః విశాఖ ఏజెన్సీ డుంబ్రిగుడ, చింతపల్లి మండలాల్లో ఆంత్రాక్స్ విజృంభిస్తుంది. ఆంత్రాక్స్ వ్యాధికి గురై విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వ్యాధిగ్రస్తులను మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పరామర్శించారు.

విశాఖ ఏజెన్సీలో ఇప్పటికే డుంబ్రిగుడ మండలం పోతంగికి చెందిన కొర్రా శ్రీను (28), కొర్రా కృష్ణ (50), కండ్రుం పంచాయితీకి చెందిన వి.అర్జున్ ( 55), వి.సన్యాసి (50), చింతపల్లి మండలం తాజంగి పంచాయితీ గొడుగుమామిడికి చెందిన కొర్రా నాగేశ్వరరావు (28), పాంగి చిన్నారావు (30)లు ఈ ఆరుగురు వ్యాధి సోకడంతో విశాఖ కెజిహెచ్ తరలించి చికిత్స అందిస్తున్నారు. జిల్లా వైద్య, అధికార యంత్రాంగం వెంటనే జోక్యంచేసుకొని ఆంత్రాక్స్ సోకిన ప్రాంతాల్లో నిపుణుల వైద్యబృందాలు ఏర్పాటుచేసి వైద్య శిభిరాలను నిర్వహించాలని, వ్యాధిగ్రస్తులకు రక్తపరీక్షలు నిర్వహించి, మిగిలిన వారికి ఆ వ్యాధిరాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ(యం) విశాఖ జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మొత్తం ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష నిర్వహించి యుద్ధప్రాతిపదికన సిబ్బంది నియామకాలు చేపట్టాలి. వ్యాధులు తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలి. మందులు అందరికీ అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాలి. మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. సంతల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి. పూర్తి స్థాయి వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో వుంచాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తోంది.

## భీమిలి న్యాయవాద సంఘం అధ్యక్షునిగా జనార్ధనరావు నియామకం




భీమునిపట్టణః భీమిలి న్యాయవాద సంఘం అధ్యక్షునిగా ఎన్. జనార్ధనరావు, రెండో సారి ఎన్నికయ్యారు కోర్ట్‌లో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడు కె. మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వర పాత్రుడు, సంయుక్త కార్యదర్శిగా ఎన్. సూరిబాబు, కోశాధికారి బోని ఈశ్వరరావులు ఎన్నికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

## నేడు సంక్షేమ వసతి గృహాల తనిఖీ

విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిటీ సభ్యుడు ఎల్.బి. వెంకటరావు ఈ నెల 11వ తేదీ బుధవారం జిల్లాలో గల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నారని జాయింట్ కలెక్టర్ - 2 డాక్టర్ సిరి ఒక ప్రకటనలో తెలిపారు. వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు భోజన సదుపాయాలు, అనుసరిస్తున్న మెను, మరియు వారి ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహార అమలు తీరుపై సభ్యులు పరిశీలిస్తారన్నారు.

## సముద్ర తీరానికి చేరిన రంగురంగుల జెల్లీఫిష్



సాగర్‌నగర్ : విశాఖలోని సాగర్‌నగర్ సమీపంలోని ఇస్కాన్ కేంద్రం, ముసలయ్య పాలెం ప్రాంత సముద్ర తీరాలకు వివిధ ఆకారాల్లోని పలు రంగుల జెల్లీఫిష్ మంగళవారం చేరాయి. ఈ సముద్ర జీవుల్లో కొంత మేరకు విషపూరిత పదార్థం ఉంటుందని భీమిలి మత్స్యశాఖ అధికారి డాక్టర్ పి. శ్రీనివాసరావు తెలిపారు. వీటినే తాకితే తామర తరహాలో దురద వచ్చి దద్దుర్లు వ్యాప్తిచెందే అవకాశం ఉందని తెలిపారు. తినేందుకు ఉపయోగపడని జెల్లీఫిష్‌ల జాతిలో ఒకటైన ఈ సముద్ర జీవి ఒక్కొక్కటి సుమారు 10కిలోల వరకు బరువు పెరుగుతుందని తెలిపారు.

### ఏపీకి ప్రత్యేక హోదా కోరుతూ 3వ రోజు చేరుకున్న
## ఆమరణ నిరాహరదీక్ష



ఆంధ్రా యూనివర్శిటీః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా కోరుతూ వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ అధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో చేస్తున్న ఆమరణ నిరాహరదీక్ష 3వ రోజుకు చేరుకుంది. దీక్షకు మద్ధతుగా ఆంధ్రాయూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొ॥ జాలాది రవి, సెక్రటరీ కోటిరెడ్డి, ప్రొ॥ సుబ్బారావు, టీచర్స్ అసోసియేషన్ తరపున సంఘీబావం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా అనేది ఆంధ్రప్రదేశ్ హక్కు. ప్రత్యేక హోదా కోసం టీచర్స్ అసోసియేషన్ విద్యార్థులకు అండగా ఉంటుందని, అవసరమయితే మేము కూడా దీక్షకు దిగుతామని అన్నారు. అనంతరం విద్యార్థి నాయకుడుకు వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. కాంతారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీలందరూ రాజీనామాలు చేస్తే కేంద్ర అదిష్టానం దిగివచ్చి ప్రత్యేక హోదా ఇస్తుందని అన్నారు. 2014 ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రత్యేక హోదా ఇస్తామని విశాఖపట్నంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పుడు ప్రత్యేక హోదా విషయంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు ప్రత్యేక హోదాకు మద్ధతు ప్రకటించి, ఆంధ్రాయూనివర్సిటీలో అడుగు పెట్టాలని అన్నారు. ఆమరణ నిరాహరదీక్ష చేస్తున్న బి. కాంతారావు, టి. సురేష్ కుమార్, సి.హెచ్. క్రాంతికిరణ్, సి.హెచ్.చిన్నబాబు ఆరోగ్యం క్షీణిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు.

ఆమరణ నిరాహర దీక్షకు మద్ధతుగా మోకాళ్ళపై నిరసన, ధర్నా, రస్తారాకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి. మోహన్‌బాబు, విద్యార్థి నాయుడుకులు జి.నాని, కళ్యాణ్, రాధాకృష్ణ, సాయికృష్ణ, బాబు, నిషేక్, గణేష్, మల్లికార్జునరెడ్డి, సురేష్, బాలాజీ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గోన్నారు.

## జాతీయ రహదారి దిగ్బంధం

**ప్రత్యేక హోదా ఆంధ్రా హక్కు, జగన్ జిందాబాద్**
**జైజై జగన్, మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్**



భీమునిపట్నంః ప్రత్యేక హోదా కోసం ఢిల్లిలో ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా వైకాపా పిలుపు మేరకు మంగళవారం తగరపువలస జాతీయ రహదారి వెంకటేశ్వరమెట్ట వద్ద రహదారి దిగ్బంధం కార్యక్రమం నిర్వహించారు.

భీమిలి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త అక్కరమాని నిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ప్రత్యేక హోదా ఆంధ్రా హక్కు, జగన్ జిందాబాద్, జైజై జగన్, మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్ అనే నినాదాలతో రహదారి దిగ్బంధం చేసారు.

ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు కాకర్లపూడి వరహాలరాజు, అక్కరమాని వెంకటరావు, జీరు వెంకటరెడ్డి, వెంకటేష్, అల్లిపిల్లి నరసింగరావు, వాసుపల్లి కొండబాబు, ఎస్ రఘునాథ రెడ్డి, బోని బంగారు నాయుడు, చెల్లూరి గౌరినాయుడు, వై.కా.పా విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రాంభుక్త, ప్రభాకర్ నాయుడు, గరికిన వెంకట్‌లు పాల్గొన్నారు.

వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా డిగ్రీ పరీక్షలు

భీమునిపట్నంః భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంగా డిగ్రీ మొదటి సంవత్సరం ఆఖరి సంవత్సరం పరీక్షలు ప్రశాంతగా జరుగుచున్నాయి.

ఈ కేంద్రంలో గాయత్రీ, కృష్ణా, బాసర వంటి ప్రైవేటు కళాశాల విద్యార్థులు పరీక్షలు ఈ నెల రెండు నుంచి రాస్తున్నారు. ఈ నెల 14 వరకూ పరీక్షలు జరుగుతాయి. ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఈ నెల 21 నుంచి మే ఒకటి వరకు జరుగుతాయి. భీమిలి డిగ్రీ కళాశాల విద్యార్థులు తగరపువలస శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల పరీక్షలు రాస్తున్నారు.

## డి.ఎల్.డి.ఎ.అధ్యక్షునిగా వెంకటప్పడును కొనసాగించాలి

**జిల్లా మంత్రి అయ్యన్నపాత్రుడు సూచన**



భీమునిపట్నంః భీమిలి డివిజన్ టి.డి.పి ఆధ్వర్యంలో స్థానిక గంటా విడిది కార్యాలయంలో సమావేశం జరిగింది. డి.ఎల్.డి.ఎ. అధ్యక్షునిగా గాడు వెంకటప్పడు నియామకాన్ని వ్యతిరేకిస్తున్న జిల్లా మంత్రి సి.హెచ్. అయ్యన్నపాత్రుడు జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయడం సమంజసం కాదు 17 మంది సభ్యులు కలిగిన డి.ఎల్.డి.ఎ. సభ్యులు అందరూ ఎన్నిక చేశారు.

ఆయన భీమిలి మండల ఎం.పి.పి.గా రెండు సార్లు ఎన్నికై ప్రజల చేత మన్నలను పొందిన వ్యక్తి. పార్టీలో సాధారణ కార్యకర్తగా పార్టీ అభివృద్ధిలో పాలుపంచుకొన్న నాయకునికి పదవి రాకుండా అడ్డు పడడం మంత్రి అయ్యన్నపాత్రుడుకు తగదని టి.డి.పి. సీనియర్ నాయకుడు చిలకా నరసింగరావు అన్నారు.

భీమిలి డివిజన్ టి.డి.పి.నాయుకులందరూ ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ గాడు వెంకటప్పడుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో భీమిలి డివిజన్ టి.డి.పి అధ్యక్ష కార్యదర్శులు గంటా నూకరాజు, గాడు సన్యాసినాయుడు, కాసరపు నాగరాజు, ఎస్.సూర్యనారాయణ, కనకల అప్పలనాయుడు, మారోజు. సంజీవ్, ఎస్. జోగారావు, కె.అప్పన్న, జి.పోలిరాజు, పార్టీ నాయుకులు చురకల రమణ, పి.యోగి, ఎం.సంజీవ్, దుర్గారావు దాసరి వెంకటేష్, అల్లిపిల్లి కోదండ, ఆర్ ,వి. రమణ, గిడుతూరి శ్రీనివాసరావు, వి.సత్యారావు, తదితరులు పాల్గొన్నారు

# విజయభాను సంపాదకీయం

## కొనసాగుతున్న ఆనవాయితీ

నేపాల్ ప్రధాని ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలి భారత పర్యటన సందర్భంగా- రెండు దేశాల మధ్య గతంలో ఏర్పడిన మనస్పర్థలను తొలిగించుకోవడానికి చిత్తశుద్ధితో కృషి సాగడం హర్షణీయం. నేపాల్ ప్రధానిగా ఎవరు అధికారం చేపట్టినా మొదట భారత్‌ను సందర్శించాలనే ఆనవాయితీని ఓలి కొనసాగించారు. రెండు దేశాల మధ్య రాకపోకలు, రవాణా పెంచడానికి వీలుగా భారత్ నుంచి ఖాఠ్మండుకు విద్యుత్ రైలు ప్రాజెక్టు చేపట్టడానికి అంగీకారం కుదిరింది. ఇంధన, వ్యవసాయ రంగాలలో కూడా సహకారానికి అంగీకారం పెరుగనుంది. నదీ జల రవాణాపై కూడా ముందడుగు పడ్డది. అయితే రెండు దేశాల మధ్య సౌహార్దత నెలకొనాలంటే, ఇంకా చాలా కృషి జరుగవలసి ఉన్నది. భారత్ తమపై పెత్తనం చేస్తూ వేధిస్తున్నదనే భావన నేపాల్ ప్రజలలో బాగా నాటుకుపోయిందనేది ఓలి మాటలను బట్టి స్పష్టమైంది. సామరస్య సహజీవనానికి పరస్పర నమ్మకం కీలకమైందని ఓలి అన్నారు. సమానత్వం, న్యాయం, పరస్పర గౌరవం, ప్రయోజనాల ప్రాతిపదికపైనే ఈ నమ్మకం ఏర్పడుతుందని ఆయన భారత్‌ను ఉద్దేశించి అన్నారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకూడదని, ఇతరుల మనోభావాలను గౌరవించాలని కూడా ఆయన హితవు పలికారు. మధేసీల ఆందోళన సందర్భంగా నేపాల్‌కు సరుకుల రవాణా నిలిచిపోవడానికి కారణం భారత్ తెర వెనుక పాత్ర అని నేపాల్ భావిస్తున్నది. అందుకే ఆధునిక యుగంలో సరుకుల రవాణాను, మనుషుల రాకపోకలను అడ్డుకోవడం తగదని ఓలి వ్యాఖ్యానించారు. ఆసియా ఖండమంతా అనుసంధానం నెలకొనాలని ఆయన సూచించారు. ఇది పరోక్షంగా ఆర్థిక దిగ్బంధంపై భారత్‌ను తప్పు పట్టడంతోపాటు, చైనా వన్ బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వడమే. ఓలి నేపాల్ ప్రజలను సంతృప్తిపరుచడానికి ఈ వ్యాఖ్యలు చేశారనడంలో సందేహం లేదు. 2015-16లో ఆర్థిక దిగ్బంధం సాగినప్పుడు నేపాల్ ప్రజలలో భారత్ పట్ల వ్యతిరేకత పెరిగిపోయింది. ఈ దశలో ప్రధానిగా ఉన్న ఓలి, రాజ్యాంగాన్ని మార్చాలన్న భారత్ ఒత్తిడికి తలొగ్గకుండా నిలబడ్డారనే అభిప్రాయం ప్రజలకు ఏర్పడ్డది. భారత్‌పై దిగ్బంధం చేసినప్పుడు ఇబ్బంది పడకుండా, ప్రత్యామ్నాయ రవాణా మార్గం ఏర్పాటు కోసం చైనాతో ఒప్పందం కుదుర్చుకోవడం కూడా ఆయన ప్రతిష్ఠను పెంచింది. నేపాల్ భారత్‌పై ఆధారపడి ఉన్న దేశంగా కాకుండా, స్వతహాగా నిలదొక్కుకోగలదనే ధీమా ప్రజలకు ఇవ్వగలిగారు. ఇటీవల పాకిస్థాన్ ప్రధానికి ఆహ్వానం పలుకడం ద్వారా భారత్ తో నిమిత్తం లేకుండా విదేశాంగ విధానం కలిగి ఉంటామనే సంకేతం ఇచ్చారు. భారత్ కరుణా కటాక్షాలతో తమ బతుకు ముడిపడి ఉన్నదనే ఆందోళన పోయి, తాము ఒత్తిడిలను తట్టుకొని నిలబడగలమనే ధీమా నేపాల్ శిష్ట వర్గంలో ఏర్పడ్డది. చైనా ప్రపంచ శక్తిగా అవతరించడం కూడా వారిలో ధైర్యం పెరుగడానికి కారణం. నేపాల్ జాతీయవాదానికి ప్రతీకగా మారిన ఓలి భారత్ పర్యటనలో అదే సరళిలో మాట్లాడారు. రెండు దేశాల మధ్య సంబంధాలను కొత్తగా నిర్వచించుకోవలసి ఉన్నదని ఓలి భారత్‌కు తనదైన రీతిలో చెప్పగలిగారు. అట్లాగని ఆయనకు భారత్‌తో విరోధం పెంచుకోవాలనే దృక్పథం కూడా లేదు. మోదీ ప్రధాని అయిన తరువాత పొరుగు దేశాలతో సంబంధాలు క్షీణించాయనే అభిప్రాయం ఉన్నది. నేపాల్ దిగ్బంధం కూడా బెడిసికొట్టింది. దీంతో భారత్ పునరాలోచనలో పడినట్టు కనిపిస్తున్నది. రెండు దేశాల మధ్య మనస్పర్థలు ఉన్నప్పటికీ, ఓలి పర్యటన సందర్భంగా సౌహార్దత వెల్లివిరియడానికి కారణం ఉన్నది. రెండు దేశాలకు పరస్పర అవసరాలు ఉన్నాయి. భారత్ దృష్టిలో ఇంతకాలం నేపాల్ అన్నివిధాలా తమపై ఆధారపడే చిన్న దేశం. కానీ ఇప్పుడు చైనా ప్రాబల్యం పెరుగడం వల్ల నేపాల్ భౌగోళికంగా కీలకప్రాంతంగా మారింది. అందువల్ల సంబంధాలను చక్కదిద్దుకోవాలని భారత్ భావిస్తున్నది. చైనా ఎంత దగ్గరైనా భారత్‌ను ఉపేక్షించలేమనేది నేపాల్‌కు తెలుసు. నేపాల్‌కు చైనా అండ ఉండవచ్చు. కానీ చైనా నుంచి సరుకుల రవాణాకు భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా లేవు, గిట్టుబాటు కూడా కాదు. అందువల్ల భారత్ దిగ్బంధం చేస్తే, అత్యవసర మార్గంగా చైనా దారి ఉపయోగపడుతుంది. కానీ వాస్తవిక పరిస్థితుల దృష్ట్యా భారత్ మీదుగా రవాణా తప్పదు. భారత్‌ను కట్టడి చేయడానికి చైనా దోస్తీ ఉపయోగపడుతుందే తప్ప, మొత్తంగా చైనా వైపు ఒరగడం నేపాల్‌కు సాధ్యం కాదు. ఇరు దేశాల ప్రజల మధ్య స్వేచ్ఛగా రాకపోకలు సాగుతున్నాయి. ప్రజల మధ్య వాణిజ్య సంబంధాలు లెక్కకు అందనంతగా పెనవేసుకొని ఉన్నాయి. నేపాల్ విదేశీ వాణిజ్యంలో మూడింట రెండు వంతులు భారత్‌తోనే సాగుతుంది.

## రబ్రీదేవి నివాసంలో సీబీఐ సోదాలు



పట్నా : రైల్వే హోటళ్ల టెండర్ల కేసులో సీబీఐ సోదాలు కొనసాగుతున్నాయి. పట్నాలోని బిహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి నివాసంలో ఈరోజు సీబీఐ సోదాలు చేపట్టింది. రైల్వే హోటళ్ల టెండర్ల కేసుకు సంబంధించి అధికారులు ఆమె నివాసంలో తనిఖీలు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజస్వియాదవ్‌ను సీబీఐ అధికారులు నాలుగు గంటలకుపైగా ప్రశ్నించారు. దాణా కుంభకోణానికి సంబంధించి పలు కేసుల్లో ఇప్పటికే లాలూ ప్రసాద్ యాదవ్ జైల్ శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే.

## కోనసీమ పిలుపుతో దద్దరిల్లిన రావులపాలెం

రావులపాలెం : సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ఇచ్చిన తీర్పుకు నిరసనగా కోనసీమ బైక్ ర్యాలీ పిలుపుతో పల్లె దద్దరిల్లింది. కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో స్థానిక కళా వెంకట్రావు జంక్షన్‌లో జాతీయ రహదారిపై కోనసీమ నలుమూలల నుండి మోటార్ బైక్‌లపై వచ్చిన వందలాది దళితుల చేరుకుని రహదారిపై నినాదాలు చేస్తూ మానవహారంగా ఏర్పడి డప్పు వాయిద్యాలతో, అంబేద్కర్ గీతాలతో దళిత జాతి ఉనికిని చాటుకున్నారు.అనంతరం ఇటీవల కాలంలో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తక్షణం ఉపసంహరించు కోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఇప్పటికే పలుచోట్ల ఎస్సీ, ఎస్టీ కులాలపై దాడులు హెచ్చుమీరుతున్నాయని ఇటువంటి పరిస్థితుల్లో అట్రాసిటీ చట్టాన్ని బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేయడం ఎంత వరకు సమంజసం అని దళిత ఐక్య వేదిక ఆరోపించింది. బైక్ ర్యాలీ పిలుపుతో ఆత్రేయపురం మండలం దళితులు బారీ బైక్ ర్యాలీగా తరలి రావడంతో మరింత ఉద్వేగ భరితులను చేసింది. కోనసీమ ముఖద్వారం వెంబడి అమలా పురం వైపుగా బైక్ ర్యాలీ ప్రారంభం అయి కొత్తపేట మీదుగా తరలి వెళ్లింది.

### అప్పన్న చందనోత్సవం తొలి టికెట్ కొనుగోలు చేసి

## విక్రయాలు ప్రారంభించిన మంత్రి గంటా



సింహాచలం : అప్పన్న చందనోత్సవం ఈ నెల 18 న జరగనున్న నేపథ్యం లో కొండపై తొలి టిక్కెట్టును మంత్రి గంటా శ్రీనివసరావు కొనుగోలు చేసి చందనోత్సవం టిక్కెట్ల విక్రయాలు ప్రారంభించరు దేవస్థానం ఈఓ కె. రామచంద్రమోహన్ చేతుల మీదుగా స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ కృష్ణమాచార్యులు వి జె ఎఫ్ అద్యక్షులు గంట్ల శ్రీనుబాబు టిడిపి నాయకులు పాశర్ల ప్రసాద్ లంక సత్తిబాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఐదు సారా రహిత గ్రామాలుగా గుర్తింపు



స్వాధీనం చేసుకున్న దృశ్యం

కొయ్యూరు : మండలంలోని ఐదు గ్రామాలను సారా రహిత గ్రామాలుగా గుర్తించినట్లు ఎక్సైజ్ ఎస్సై ఎం.మోహనరావు తెలిపారు. నవోదయం రెండవ విడతలో భాగంగా ఎం.మాకవరం గ్రామ శివార్లలో చీడిపాలెం, ఎం.మాకవరం గ్రామ శివార్లలో సారా బట్టీలపై దాడి చేసి 500 లీటర్ల పులుపు ధ్వంసం చేశారు. అనంతరం కొయ్యూరు వైన్‌షాపు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై మోహనరావు మాట్లాడుతూ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగతున్న సారా నిషేదిత కార్యక్రమం నవోదయం రెండవ విడత మండలంలో చీడిపాలెం, ఎం.మాకవరం, మర్రిపాలెం, చిట్టింపాడు, రామన్నపాలెం ఐదు గ్రామాలను పూర్తి స్థాయిలో సారా నిషేదించాలనే ఉద్దేశ్యంతో కేటగిరి(ఎ) కింద గుర్తించామన్నారు. గతంలో సారా కేసులు ఉన్నవారికి సెక్షన్ 110 విధిస్తామని, 109 సెక్షన్ కింద బైండోవర్ కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. మండలంలో సారా రహిత మండలంగా చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సి శంకర్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పీలా తీరుపై మండిపడ్డ దాడి



అనకాపల్లి : 2014 ఎన్నికలలో గెలిచిన పీలా గోవింద సత్యనారాయణ అడ్డంగా దోచుకుంటున్నారని రైతు భారతిలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో దాడి వీరభద్రరావు ధ్వజమెత్తారు. సుమారు 15 వేల ఎకరాల పంట భూములను ఎడారిగా మార్పు చేయడం కోసం శారదానదిపై తగరంపూడి వద్ద ఆనకట్టలు మంజూరు చేసారని, వివరించారు. కాంట్రాక్టర్ల ప్రయోజనం కోసం కమీషన్‌లు దండుకోవడం కోసం, స్దానిక రైతుల మనోభావాలను లక్ష్యంగా పెట్టుకోకుండా, ఈ ఆనకట్టును మంజూరు చేసినట్లు స్పష్టం అవుతుందని తెలిపారు. బ్రిటీష్ హాయంలో కట్టిన గ్రోయిన్లను తొలగిస్తున్నారని, ఎమ్మెల్యేకు సంబం దించిన బంధువైన ఇంజనీర్ రాపేటి నాగేశ్వరరావు ఆర్‌ఈసిఎస్ సమా వేశంలో ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎ.బాలకృష్ణ, వైఎస్ భద్రం, విల్లూరి రాము, విల్లూరి పైడారావు తదితరులు పాల్గొన్నారు.

## సమయం కవి

## అనర్హులకు అందలమివ్వరాదు

ఒక పని చెయ్యాలంటే ఆ పని చేసేవారికి దానిని పూర్తి చేసే శక్తిసామర్థ్యాలు వుండాలి. అంటే వారు ఆ పని చెయ్యడానికి అర్హులైయుండాలి. ప్రతి ఉద్యోగానికీ ఒక అర్హతను నిర్ణయిస్తారు. కాబట్టి వారు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో, పని సరిగ్గా చెయ్యగలరా అనేవి పరీక్షించి వారికి ఆ ఉద్యోగం కేటాయిస్తారు. కానీ ఏం చేస్తాడో తెలియకుండా పొందే ఉద్యేగమే రాజకీయ పదవులు, ఒక ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకుంటే అతను ఏం చేస్తాడో తెలియదు. కాబట్టి మనం రాజకీయ నాయకులను ఎన్నుకునేటప్పుడు వారి అర్హతలను గుణగణాలను పరిశీలించి ఎన్నుకోవాలి. కానీ నేడు అధికారంలో, చట్టసభలలో ఉన్న వారిలో సగానికి సగం మంది నేరచరిత్ర కలిగిన వారే. వారు చట్టసభలో కూర్చున్నా తమ సహజ గుణాన్ని వీడకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అటువంటి అనర్హులను అందలమెక్కిస్తే మన దేశప్రగతి ప్రశ్నార్థకంగా మారుతుంది. వారు పంచే డబ్బుకీ, పోసే మద్యానికి తలొగ్గి ఓటు వేస్తే అయిదు సంవత్సరాల పాటు వారు మనతో చెలగాటమాడతారు. కాబట్టి మంచివారిని రాజకీయాలలో ప్రోత్సహించాలి. అనర్హులకు అందలమివ్వరాదని ఓ శతకకవి ఇలా రాశాడు.

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
వొనరగ చట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

## పంచాంగం

| మాసం : చైత్ర ; తిథి : ఏకాదశి పూర్తి; ధనిష్ట రా.11.51; వర్జ్యం లేదు. | బుధవారం 11-04-2018 |
|---|---|

a **మేషం** : విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మర మ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్‌ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

## అయ్యన్న అనుభవమంత లేదు అమర్‌నాథ్ వయస్సు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

నర్సీపట్నం : మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజకీయ అనుభవమంత వయసు కూడా లేని గుడివాడ అమర్‌నాథ్ అనుచిత వ్యాఖ్యలు చేసి తన సంస్కారహీనతను చాటుకున్నారని నర్సీపట్నం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు ఘాటుగా విమర్శించారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, నాతవరం జడ్పీటీసీ కరక సత్యనారాయణ, ఎంపీపీలు సుకల రమణమ్మ, సన్యాసిదేవుడు, సత్యనారాయణ ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ కార్యవర్గ సభ్యులు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ రాజకీయ పార్టీల మధ్య విమర్శలు విధానపరంగా జరగాలే గానీ వ్యక్తి దూషణలు కూడదన్నారు. అభివఅద్ధి సంక్షేమం గురించి ఏమి అనలేక వైఎస్సార్ సీపీ నాయకులు నీచమైన, తిట్లదండకాన్ని ఆశ్రయిస్తున్నారని ఇటీవల విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలే ఉదాహరణగా చెప్పారు. గురునాథ్ వ్యాఖ్యలతో టిడిపి క్యాడర్ చాలా మనస్తాపానికి గురయ్యారని, అదే స్థాయిలో సమాధానం ఇవ్వడానికి తమ సంస్కారం అడ్డు వస్తున్న దన్నారు. కనుసైగ చేస్తే మంత్రి కనబడరు అన్న అమర్‌నాథ్ తన సొంత నియోజకవర్గంలోనే ఏమి చేయలేకపోయారన్నారు. అయ్యన్న పాత్రుడు విలువలతో కూడిన మహా వ్యక్తి అని అటువంటివారిని ఏమన్నా ప్రజలు చూస్తూ ఊరుకోరని అమర్‌నాథ్ గుర్తించాలన్నారు. వైసీపీ పార్టీలో ఇటువంటి చేతగాని ప్రగల్భాలు పలికే ఉంటారని ఇది తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్త ఆత్మగౌరవంతో పోరాడే సైనికుడిలా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తెలుగు దేశం పార్టీ ఎంపిపిలు, జడ్పీటిసి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురంలో చలివేంద్రం ప్రారంభం




విశాఖపట్నం: 12వవార్డు శాంతిపురం మెయిన్‌రోడ్డులో ఎన్‌రిచ్ సంస్థ శ్రీ శాంతిదుర్గా ఆటోస్టాండు సభ్యులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించింది. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు స్టాండు సభ్యులు తెలిపారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా ముఖ్య అతిథి అయిన ద్వారకా పోలీస్‌స్టేషన్ ఇన్‌సెక్టర్ ఎం.రాంబాబు దాహార్తులకు మజ్జిగను పంచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌రిచ్ ప్రెసిడెంట్ ఎం.తిలక్ పట్నాయక్, కె.బంగారురాజు, ఆటో యూనియన్ సభ్యులు చిన్నారావు, నీలబాబు, అప్పారావు, రమణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం వైసీపీ అలుపెరగని ఉద్యమం



నర్సీపట్నం : ప్రత్యేక హోదా కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలుపెరగని ఉద్యమం చేస్తామని నర్సీపట్నం వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ పెట్ల ఉమాశంకరగణేష్ అన్నారు. వైసిపి ఎంపిలకు మద్దతుగా చేస్తున్న నిరాహారదీక్షలు మంగళవారం కూడా కొనసాగాయి.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కేంద్రం విభజన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రత్యేక హోదా, విశాఖ రైల్వేజోన్, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్యాకేజీలను వెంటనే ప్రకటించాలన్నారు. కేంద్రం రాష్ట్రంపై చిన్న చూపు చూస్తుంటే చంద్రబాబునాయుడు ప్రశ్నించకపోవడం నిజంగా సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు రామకృష్ణ, కౌన్సిలర్లు తమరాన అప్పలనాయుడు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

### ఘనంగా పురుషోత్తపురంలో తాళ్లమ జాతర

యలమంచిలి రూరల్ : మండల పరిధి పురుషోత్తపురం గ్రామంలో తాళ్లమ్మ జాతరను మంగళవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పురుషోత్తపురంతో పాటు కొత్తలి, పోతిరెడ్డిపాలెం, రుక్మిణిపురం గ్రామాలకు చెందిన ప్రజల ఆరాధ్యదైవం కావడంతో భారీ ఎత్తున తెల్లవారుజాము నుంచ మొక్కులు తీర్చుకునేందుకు బారులు తీరారు. జాతర సందర్భంగా నాలుగు గ్రామాల్లోని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

### రూ.80కోట్లతో ఉపాధి పనులు

కొయ్యూరు : చింతపల్లి క్లస్టర్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీ పథకం ద్వారా రూ.80 కోట్లతో పనులు నిర్వహించనున్నట్టు పథకం ఏపిడి రవీంద్రనాధ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో మూడు మండలాల్లో చేపట్టిన పనులకు రూ.35.5 కోట్లు మేర కూలీ చెల్లించామన్నారు. కొయ్యూరు, చింతపల్లి, జికెవీధి మండలాల్లో 8,853 కుటుంబాలకు వంద రోజుల పనులు కల్పించడం జరిగిందన్నారు. ఆధార్ కార్డుల అనుసంధానం చేయకపోవడం వలన రూ.1.7లక్షల సస్పెండ్ అకౌంట్‌లో ఉంచినట్టు తెలిపారు.


# శ్రీ చైతన్య ఒలింపియాడ్ విజేతలకు

## మంత్రి గంటా అభినందనలు



విశాఖపట్నం: ఐఎన్‌టిఎస్ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్) 2018 పరీక్షలో విశాఖ పట్నం జోన్ శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభను కనబర్చారు. దేశవ్యాప్తంగా రెండు దశలలో జరిగిన ఈ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుతంగా రాణించి ఐఎన్‌టిఎస్ఓ ప్రతినిధులు అందజేసే బహుమతులు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, డిజిటల్ వాచ్‌లు మొదల గునవి అధిక సంఖ్యలో అందు కున్నారు. శ్రీ చైతన్య అందించే విభిన్న అకడ మిక్ ప్రోగ్రామ్స్ పటిష్ట ప్రణా ళికలు, ప్రతిభ గల ఉపాధ్యాయ సిబ్బంది ఇటువంటి విజయానికి కారణమని సంస్థ అకడమిక్ డైరెక్టర్ సీమ పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విజేతలైన విద్యార్థినీ, విద్యా ర్థులను మంగళవారం తన ఇంటికి పిలిపిం చుకుని అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య నాగేశ్వరరావు, ఒలింపియాడ్ ప్రతినిధులు, శ్రీ చైతన్య ఉత్తరాంధ్రా ఏజిఎం-ఎమ్.వి.సురేష్, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### పాశర్ల మాతృమూర్తిని పరామర్శించిన మంత్రి గంటా



సింహాచలం : 72 వ వార్డ్ టిడిపి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు టిడిపి నాయకులు పాశర్ల ప్రసాద్ మాతృమూర్తి అయినటువంటి వరాహలమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడు తున్న ఆమెను మానవ వనరులు శాఖామంత్రి గంటా శ్రీనివసరావు పాశర్ల ప్రసాద్ నివాసంలో వారి కుటుంబసభ్యులను కలిసి వరహాలమ్మని ఆరోగ్య విషయం అడిగి కాసేపు ఆమెతో ముచ్చటించారు కుటుంబ సభ్యులను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

### 839 మందికి

## ఉచిత వైద్య పరీక్షలు

విశాఖపట్నం: రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి సేవాపీఠం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సంచార వైద్య శాలల ద్వారా 839 మందికి ఉచిత వైద్యసేవలందించారు. నగరంలోని చంగలరావుపేట, బర్మాక్యాంపు, యలమంచిలి వీధి, అక్కయ్యపాలెం, లక్ష్మీపురం, వడ్లపూడి, పాత గోపాలపట్నం, ఆనందపురం మండలంలోని పందలపాక, సీతమ్మపాలెం తదితర ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటుచేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

### లంకెలపాలెంలో

## చంద్రన్న బీమా అందజేత



పరవాడ: 56వవార్డు లంకెలపాలెం బిసికోలనీలో పెదపల్లి వెంకటరమణ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఆయన భార్య పెదపల్లి లక్ష్మికి జిల్లా కార్య నిర్వహక కార్యదర్శి రౌతు శ్రీనువాసురావు చేతుల మీదుగా ఐదువేల రూపాయలు చంద్రన్న బీమాను పంపిణీ చేశారు. అనంతరము ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా పేదప్రజలు పాలిట ధీమా అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతుమూర్తి, గుర్రంరాజు, గ్రామపెద్దలు, భీమామిత్ర హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు కొత్త పింఛన్లు పంపిణీ



కంచరపాలెం : జివిఎంసి పరిధి 40, 41వ వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు కొత్త ఫించన్లు పంపిణీ కార్యక్రమం జివిఎంసి 40 వ వార్డు పరిధి నరేంద్ర నగర్ వద్ద నున్న అంబేద్కర్ భవన్‌లో మంగళవారం ఉదయం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న టీడీపి, బిజేపి వార్డు అధ్యక్షులు జాకీరుద్దీన్, కాళ్ళ ఆదిబాబు, ఆళ్ల రమేష్‌లు లబ్ధిదారులకు కొత్త పింఛన్లు అందజేశారు. 40వ వార్డు కు సంబంధించి 90, 41వ వార్డుకు సంబంధించి 120 మంది అర్హులకు పింఛన్లు అందజేసినట్లుగా జివిఎంసి జోన్-4 పి.డి చిట్టిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.ఒ జగదీశ్వరి, బిజేపి జన్మభూమి కమిటీ సభ్యురాలు ఎస్. ఉమాదేవి, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అంబేద్కర్ జయంతి సందర్భంగా మౌనదీక్ష కార్యక్రమం: కొణతాల రామకృష్ణ



అనకాపల్లి : అంబేద్కర్ జయంతి సందర్భంగా 14 వ తేదీన బాబూజగజ్జీవనరావు ఉత్తరాంధ్ర సృజల శ్రవంతి ప్రాజెక్టు పనులను వెంటనే మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ మౌనదీక్ష కార్యక్రమం చేపడుతున్నామని, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 14 న ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ఉత్తరాంధ్ర సృజల శ్రవంతి ప్రాజెక్టు సాధన సమితి ఆధ్వర్యంలో సబ్బవరంలో నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైతులు యువతీ, యువకులు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగస్తులు, వివిధ ప్రజా సంఘ సభ్యులు, మహిళలు, రైతు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, కోరారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు, త్రాగు నీరు, కష్టాలు శాశ్వత పరిష్కారానికి ఏకైక మార్గం బాబూ జగజ్జీవన్‌రావ్ ఉత్తరాంధ్ర సృజల శ్రవంతి ప్రాజెక్టు పనులను పూర్తి చేయడం తప్ప మరో మార్గం లేదని వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్త అవ్వడం వలన విశాఖజిల్లాలో 18 మండలాలలో 3.21 లక్షల ఎకరాలకు, విజయనగరం జిల్లాలో 24 మండలాలలో 3.94 లక్షల ఎకరాలకు, శ్రీకాకుళం జిల్లాలో ఆరు మండలాలలో 0.85 లక్షల ఎకరాలకు మొత్తం 8 లక్షల ఎకరాలు సాగునీరు 12 గ్రామాలకు త్రాగునీరు వీటన్నిటికి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలసాల కిషోర్, ఎంపీటీసీ సభ్యులు చదరం నాగేశ్వరరావు, కాంద్రేగుల చందు, పిహెచ్‌డి కుమార్, పి. సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్‌లో చేరేందుకు

### ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి

రావికమతం : మరుపాక ఆదర్శ పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ (www.cse.ap.gov.in, www.apms.ap.gov.in) ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలన్నారు. ఒసి అభ్యర్థులు రూ.100, బిసి అభ్యర్థులు రూ.60, ఎస్సీ, ఎస్టీలు రూ.30లు ఫీజు చెల్లించాలన్నారు. అప్లై చేసిన ప్రింట్ కాఫీని కళాశాలలో సమర్పించాలన్నారు. నేరుగా కళాశాల నుండి అప్లై చేసుకోవడానికి ఫీజుతో పాటు రూ.30 అదనంగా చెల్లించాలని చెప్పారు. దీనికి ఎస్ఎస్‌సి హాల్‌టికెట్, స్టడీ, ఆధార్, ఫొటో, కుల వంటి ధృవీకరణ పత్రాలు జత చేయాలన్నారు. తమ కళాశాలలో ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి గ్రూపుల నందు 20 సీట్లు కలవన్నారు. మే నెల 23వ తేదీన ఎంపిక జాబితా ప్రదర్శన, 25 నుండి 28 వరకు ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికేట్ పరిశీలన, జూన్ నెల 1వ తేదీ నుడి తరగతులు ప్రారంభిస్తారన్నారు. మరెన్ని వివరాలకు 7032996533, 9491249321 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# 49వ వార్డులో సామాజికభవనానికి శంకుస్థాపన



సింధియా: జీవీయంసీ 49వ వార్డు మల్కాపురం యాదవ వీధిలో సామాజికభవనం నిర్మాణం పనులకు మంగళవారం వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేష్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వార్డు అభివృద్ధి పనులలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి. గణబాబు ఆదేశాలమేరకు సుమారు రూ.15లక్షల ప్రభుత్వ నిధులతో సామాజిక భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. స్థానికుల అవసరార్థం ఈ నిర్మాణం పనులను చేపట్టినట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాణమండలి యాదవ సంఘం అధ్యక్షులు వాకాడ వాసు, గౌరవ అధ్యక్షులు నూనెల శ్రీను(ఆర్మిశ్రీను), ప్రధాన కార్యదర్శి నూనెల క్రిష్ణ, సభ్యులు బర్ల కనకరాజు, వార్డు తెదేపా ఉపాధ్యక్షులు మజ్జిమాలినాయుడు, నాయకులు కాకి పోలిరెడ్డి, జోజిబాబు, తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా సాధించే వరకు పోరాడతం

### వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్‌కుమార్



అనకాపల్లి : ప్రత్యేక హోదా ఐదు కోట్ల ఆంధ్రుల హక్కు అని, ప్రధాన మోడీ ఇచ్చే బిక్ష కాదని, ప్రత్యేక హెూదా వైఎస్ఆర్ పార్టీ సాధించే వరకు ప్రజల పక్షాన ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. మంగళవారం వైసీపీ నాయకులు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ఎఎంఎఎల్ కాలేజీ కొత్తూరు సెంటర్ జాతీయ రహదారిపై వైసీపీ నాయకులు రోడ్డును నిర్బంధించి ధర్నా, ఆందోళన చేపట్టారు. ముందుగా దీక్ష శిభిరం నుండి, వైసీపీ నాయకులు జాతీయరహదారి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ప్రత్యేక హెూదా ప్రకటించకుండా, జాప్యం చేస్తుందని, వైఎస్ఆర్‌పార్టీ ఎంపీలు రాజీనామా చేసి, నిరాహారదీక్షలు చేస్తున్న మోడీ ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్‌పార్టీ అనేక ఉద్యమాలు చేపట్టిందని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రత్యేక హెూదాపై చిత్తశుద్ధి ఉంటే, తెలుగుదేశం ఎంపీలు కూడా రాజీనామా చేసి ప్రత్యేక హెూదా పోరులో వైసీపీతో కలిసి రావాలని అన్నారు. చంద్రబాబునాయుడు తన కొడుకు నారా లోకేష్ కలిసి నాలుగేళ్లుగా నాటకాల మీద నాటకాలు ఆడుతున్నారని, ప్రజలకు చేసిందేమి లేదని, ఇప్పటికైనా నాటకాలు కట్టిపెట్టి ప్రత్యేక హెూదా పై వైసీపీ ఎంపీలు రాజీనామా చేసినట్లుగా తెలుగుదేశం ఎంపీలు కూడా రాజీనామా చేయాలని అన్నారు. మహిళా నాయకురాలు నడిపల్లి శోభారాణి మాట్లాడుతూ మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హెూదాపై 2014 నుండి అనేక విదాలుగా రాష్ట్రంలో నిరసనలు తెలిపారని, వైసిపి నాయకులు తమ పదవులను కూడా హెూదా కోసం తృణప్రాయంగా వదులుకున్నారని, ఆమె అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్టానికి చేసిన అభివృద్ధి తప్పా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ప్రత్యేక హెూదా సాధించేవరకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రైల్‌రోఖో కార్యక్రమం నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, కత్తెర శ్రీధర్, గాంధీ, భూలోకనాయుడు, గొల్లవిల్లి శ్రీను, కరక సోమునాయుడు, తేగాడ లక్ష్మి, గణేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### 'మ్యాక్స్ ఎమర్జింగ్ స్టార్ 2018' పేరిట యువతకు పోటీలు

విశాఖపట్నం : ప్రఖ్యాత అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ 'మ్యాక్స్ ఎమర్జింగ్ స్టార్ 2018' పేరిట ఈనెల 12వతేదీన విశాఖలో గల మ్యాక్స్ స్టోర్, విఐపిరోడ్డులో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంటవరకు అడిషన్స్ నిర్వహించనున్నది. కాంటెస్ట్‌లో భాగంగా 'మిస్టర్ & మిస్ మ్యాక్సి ఎమర్జింగ్ స్టార్'ను ఎంపిక చేయడం జరుగు తుంది. ఆసక్తి గల యువతి, యువకులకు మంచి అవకాశం.

**పాస్‌పోర్టు పోయినది**

ఆరిలోవకు చెందిన
షేక్ అబ్దుల్ మునాఫ్
S/o. ఎస్.యమ్.సదరుద్దీన్‌కు
చెందిన పాస్‌పోర్టు
E 8830799 పోయినది.
మార్చినెల 10వతేదీన
చినముషిడివాడ ఆటోలో వెళ్తుండగా
పోయినది. ఇది ఎవరికైనా దొరికిన
యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు
సంప్రదించవలసిందిగా
తెలియగోరుచున్నాము.

Cell No:
9966474082
9866239660

# ఉప రాష్ట్రపతి పర్యటన విజయవంతం గావించాలి

### ఇన్‌ఛార్జి కలెక్టర్ డా.జి.సృజన



విశాఖపట్నం: గౌరవ భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈనెల 12, 13 తేదీలలో జిల్లాకు వచ్చి పలు కార్యక్రమాలలో పాల్గొననున్నందున అవసరమైన ఏర్పాట్లు గావించాలని ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. మంగళవారం ఈ విషయంపై కలెక్టరు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి 12వతేదీన ఆంధ్రాయూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఐఐపిఇ కార్యక్రమానికి, శివాజీపాలెం రోడ్డులో గల యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆఫ్ విమెన్‌లో నూతనంగా నిర్మించిన లెక్చర్ హాల్ కమ్ లేబరేటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానితులు, ప్రజెంటేషన్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. తదుపరి 13వతేదీన వుడా చిల్డ్రన్ థియేటర్‌లో పలు ప్రభుత్వ రంగ సంస్థల సిఎంజిలతో సమావేశం కానున్నారన్నారు. దీనికి ఆయా సంస్థల ప్రతినిధులు ముందస్తు ఏర్పాట్లు గావించాలని కోరారు. ఆంధ్రాయూనివర్శిటీ హైస్కూలు, మద్దిలపాలెం వద్ద గల కాకతీయ కన్వెన్షన్ సెంటర్‌లో శ్రీనివాస కల్యాణోత్సవం మరియు మహిళా ఇంజనీరింగు కాలేజి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు తగు ఏర్పాట్లు గావించాలని, పోలీసు అధికారులు తమ బందోబస్తు ఏర్పాట్లు గావించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖరరెడ్డి, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ గోవిందరాజులు, డా.వియస్ఆర్‌కె.ప్రసాద్, డైరెక్టర్ ఐఐపిఇ, ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, పలువురు జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**In the Hon'ble Court of the III Addl. Metropolitan Magistrate : At Gajuwaka**
**C.C. 509/2017**

**Between :**
**E.Demudu** ...Complainant
**And**
**S.V.A.Satish Kumar** ...Accused

**NOTICE**

**To,**
**Accused:**
**SettiPatula Venkata Appala Satish Kumar,**
**S/o.Anjaneyulu, Hindu,**
**R/at: D.No.29-19-16/1, Gollalapalem, Jail Road,**
**Visakhapatnam.**

Please take notice that the above named Complainant filed the above C.C. against you and the matter stands posted to 19-04-2018 for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **19-04-2018 at 10.30 A.M** above court to answer all material questions failing which the matter will be heard determined in your absence exparte, as per law.

**(By order of the Hon'ble Court)**

**P.RAMESH BABU**
**CH.JAGGUNAIDU**
**Advocates**
**Visakhapatnam.**
**Cell: 9966509328**

# దళిత హక్కులపై అవగాహన సదస్సు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరంలో మంగళ వారం జరిగిన దళితుల అవగాహన సదస్సులో ముందుగా భారత రాజ్యాంగంలో పొందుపరచిన దళిత హక్కుల నిర్వీర్యంలో గాని షెడ్యూల్డ్ కులముల,షెడ్యూల్డ్ తెగల హత్యాచార నిరోధక చట్టము అమలులో నిర్వీర్యం ఎవరు చెసినా అందుకు తగిన శాస్తి అనుభవించక తప్పదని షెడ్యూల్డ్ కులాల పరిరక్షణ వేదిక పేర్కొంది. ఇటీవల ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తిర్పును నిరశిస్తూ దళిత హక్కులను గ్రామ,గ్రామాన తీసుకొని వెళ్లవలసిన అవసరం మనకు ఎంతైనా ఉందని మంగళ వారం స్దానిక రాజ రాజేశ్వరి ఫంక్షన్ హాలు నందు సరమర్ల.చంద్రరావు అధ్యక్షతన షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సు జరిగింది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి దళితులును అనగ ద్రొక్కాలని పాలక వర్గ ప్రభుత్వాలు ఎప్పుడూ కుట్ర చేస్తూనే ఉన్నాయని అన్నారు. చట్టాన్ని నిర్వీర్యం చేస్తే దళితులను అనగ ద్రొక్కే కుట్రకు అవకాశం ఉందని అన్నారు.ఇటువంటి అన్యాయాన్ని ప్రతీ దళిత నాయకుడు నిస్వార్ధంతో దళిత హక్కులను పరిరక్షంచుకొంటానని దళిత జాతికోసం ప్రతీ ఒక్కడూ పాటుపడతానని ఈ సమావేశంలో ప్రతిజ్ఞ చేసారు.భారత్ బంద్ సందర్భంగా అమరులైన దళితులకు ఈ సమావేశంలో నివాళులు అర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో యన్.కృష్ణఫర్, శెట్టిబత్తుల. రాజ బాబు, రాజాల.చిట్టిబాబు, సరమర్ల. మధుబాబు, శెట్టిబత్తుల .కుమార్ రాజా, ఇందుగబల్లి. నూక రాజు యస్. మోషేరావు, గుల్లా.దాసు,రాయి .శ్రీనివాస్, పిల్లి. బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

# బి.టి. రోడ్డు నిర్మాణ పనులు త్వరతగతిన పూర్తి చేయాలి

## గ్రామస్తుల డిమాండ్

యానాం : అస్తవ్యస్తంగా తయారైన రోడ్లుకు బిటి రోడ్ల నిర్మాణపనులు త్వరతగతిన పూర్తిచేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. సుమారు రూ. 15 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బిటి నిర్మాణపనులు సావిత్రినగర్ నుండి 216 జాతీయ రహదారి వరకు పనులు చేపట్టారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యంవలన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వలన ఈ పనులు నత్తనడకన సాగడంపై ప్రాయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికే సావిత్రినగర్ నుండి ప్రారంభమైన బిటి రోడ్డు పనులు దరియాలతిప్ప సమీపంవరకు పూర్తి చేసారు. అయితే రోడ్డు ప్రకన వెడల్పు పనులు నత్తనడకన సాగడం వర్షాలు వచ్చేటప్పటికీ పూర్తి అవుతాయనే నమ్మకం కలగడంలేదన్నారు. ఈ విషయంపై ప్రజాపనుల శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని కోరారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు యానాం పర్యటనకు వచ్చినప్పుడే పనులు జరుగుతున్నాయని లేని సమయంలో పనులు నిమ్మదిగా సాగుతున్నాయన్నారు. ఈ నిర్మాణ పనులపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



దొండపర్తి శ్రీసూర్యజంక్షన్ వద్ద పరదేశియమ్మ ఆలయం వద్ద 15, 31 మరియు 44 వార్డుల దక్షిణనియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని వెంటనే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 15 వార్డు టిడిపి అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31 వార్డు నాగేంద్ర, 44వ వార్డు చిన్నకుమార్, లక్ష్మీశివ ప్రసాద్, ముక్తి రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, శంకరరావు, రమణమూర్తి (జివిఎంసి), జన్మభూమి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబికి చిక్కిన గోపాలపట్నం మార్కెటింగ్ సెక్రటరీ ఎస్టీ నాయుడు



విశాఖపట్నం : లంచం తీసుకుంటూ విశాఖపట్నం వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సెక్రటరీ ఎస్.టి. నాయుడు మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కంచరపాలెం జీడిపప్పు హెూల్‌సేల్ డీలర్, ఎస్ఎస్ఎస్ స్టోర్స్ పీఆర్‌వీ జగన్నాథరావుకు అసెస్‌మెంట్ ఆర్డర్ జారీ చేసేందుకు రూ. 10 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితులు ఏసీబీని అశ్రయించారు. పథకం ప్రకారం మంగళవారం కార్యాలయంలో సూపర్‌వైజర్ జనార్ధన్ ద్వారా బాధితుడు డబ్బులు ఇవ్వగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడు నాయుడును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# సాత్విక్ సాయిరాజ్‌ను అభినందించిన ఎంపి రవీంద్రబాబు

అమలాపురం: భారతదేశం గర్వించదగ్గ క్రీడాకారుల్లో అమలాపురానికి చెందిన రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ఒకడుగా నిలిచి భవిష్యత్‌లో కోనసీమకీర్తి ప్రతిష్టలను ప్రపంచంలో నిలుపుతాడని అమలాపురం పార్లమెంటు సభ్యులు డా.పండుల రవీంద్రబాబు అన్నారు. ప్రతిష్టాత్మకమైన కామన్వెల్త్ క్రీడల్లో షటిల్ బ్యాడ్మింటన్ టీమ్ ఈవెంట్‌లో భారత్ టీమ్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకుని స్వర్ణపతకం సాధించడం గర్వించదగ్గ విషయమైతే అందులో అమలాపురానికి చెందని క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్‌సాయిరాజ్ భాగస్వామి కావడం కోనసీమకు గర్వకారణమని ఎంపి రవీంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా సాయిరాజ్‌ను, అతని కుటుంబ సభ్యులను ఎంపి అభినందిస్తూ షటిల్ బ్యాడ్మింటన్ సాయిరాజ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాందించి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని ఎంపి ఆకాంక్షించారు.

# ఏటిగట్టు రహదారి విస్తర్ణ ఇంజురం మీదుగా చేపట్టాలి

తాళ్లరేవు : రావులపాలెం, జొన్నాడ నుండి అభివృద్ధి చేస్తున్న ఏటిగట్టు రహదారిని ఇంజరంమీదుగా అభివృద్ధి చేయాలని వైఎస్ఆర్ సిపీ నాయకుడు భూపతిరాజు బుచ్చిరాజు డిమాండ్ చేశారు. జొన్నాడ నుండి యానాం వరకు ఉన్న ఈ రహదారిని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఇటీవల సర్వేచేపట్టిందన్నారు. అయితే ఈ రహదారిని యానాం మీదుగా చేయడంవలన భవిష్యత్తులో అనేక సరిహద్దు ఇబ్బందులు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో గోవలంక ఇసుకర్యాంప్ నుంచి ఇంజరం చర్చిమీదుగా ద్రక్షారం ఆర్ అండ్ బి రహదారికి కలపాలన్నారు. యానాం మీదుగా అభివృద్ధి చేయడంవలన పుదుచ్చేరి ప్రభుత్వానికి పన్నులు చెల్లించాలని అలాగే వాహనదారులపై కేసులు బనాయించే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ముమ్మిడివరం, రామచంద్రపురం ఎమ్మెల్యేలు ప్రత్యేకదృష్టి సారించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఫెన్సనర్స్ వారి ఆద్వర్యంలో ఆంధ్రబ్యాంక్ మేనేజర్‌కి ఘన సన్మానము



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్టేట్ గవర్నమెంట్ ఫెన్సనర్స్ అసోసియేషన్ శ్రీ సత్యదేవ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పోల్నాటి.గోవిందరావు,అధ్యక్షుడు వరహాలు, సెక్రటరీ కాంతారావు, ఆద్వర్యంలో ఆంధ్రబ్యాంకు అన్నవరం శాఖ బ్యాంకు మేనేజర్ సాంబశివరావును మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆంధ్రబ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఫెన్సనర్స్ కు ఏవిధమైన సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తానని అలాగే ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

# గోసంరక్షణ ట్రస్ట్‌కి రూ.2,00,000/- విరాళము

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము సత్యదేవుని సన్నిధి నందు నిర్వహిస్తున్న గోసంరక్షణ ట్రస్ట్ కి సుందరం బియన్పీ పరిబాస్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెందిన వారు రూ.2,00,000/- విరాళముగా ఈవో ఎమ్.జితేంద్రకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దామెర.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ విద్యార్థులకు ఉపకార వేతనాల పరీక్ష

విశాఖపట్నం : జేఈఈ 2020 అభ్యర్థుల కోసం క్యూరేట్ పేరిట ఉపకార వేతనం కోసం పరీక్ష ఫిట్జి నిర్వహిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ ఆర్.ఎల్. త్రిక తెలిపారు. జెఈఈ లో మంచి మార్కులు సాధించి తమ కలలను కాకారం చేసుకోవాలనుకునే విద్యార్థులకు క్యూరేట్ పేరిట స్కార్‌షిప్ టెస్ట్ నిర్వహించి అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జేఈఈ మెయిన్ పరీక్ష విధానానికి తగ్గట్టుగా ఈ టెస్ట్ రూపొందించబడిందన్నారు. విద్యార్థులు ప్రతిభ ఐక్యూ, లెవెల్ నిర్ధారించడం జరుగుతుంది. ఈ నెల 22వ తేదీన ఈ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం విద్యార్థులు ఏప్రిల్ 20వ తేదీలోగా ఫిట్జిసంస్థకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలు నింపిన విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ధత సాధించిన విద్యార్థులు ఫిట్జి రెండు సంవత్సరాల తరగతులు ప్రోగ్రామ్‌లో చేరే అవకాశం ఉందన్నారు. ప్రతిభా వంతలైన విద్యార్థులకే కాకుండా సాధారణ విద్యార్థులకు కూడా శిక్షణకు ఉపకావేతనం అందిస్తామన్నారు. విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో రిలే దీక్షలు

రావులపాలెం : స్థానిక వైఎస్సార్సీపి కార్యాలయంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు మంగళవారం కొనసాగాయి. ప్రత్యేక హెూదా ఆంధ్రుల హక్కు అంటూ వైఎస్సార్సీపి కార్యాలయం వద్ద నాల్గవరోజు రిలే దీక్షలు కొనసాగాయి. ప్రత్యేక హెూదా కోసం వైఎస్సార్సీపి పార్లమెంటు సభ్యులు రాజీనామాలకు మద్దతుగా పెద్ద ఎత్తున వైఎస్సార్సీపి కార్యకర్తలు, నాయకులు జాతీయ రహదారుల దిగ్భందనం చేసారు.

ఈ సందర్భముగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో ఏ పార్టీ ఉన్నా రాష్ట్రానికి అన్యాయం చేస్తూనే వస్తున్నాయని, ప్రత్యేక హెూదా సాదించేవరకూ వైఎస్సార్సీపి తీవ్రంగా కృషి చేస్తుందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, స్థానికులు, కార్యకర్తలు పోస్ట్‌కార్డులను పోస్ట్ బాక్సులో వేసి ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, కర్రి నాగిరెడ్డి, అప్పారి విజయకుమార్, రెడ్డి చంటి, బొక్కా వెంకటలక్ష్మి, మల్లిడి రామిరెడ్డి, రామారావు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాన్ని సందర్శించి రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు



అమలాపురం: ఆహార భద్రతా చట్టాన్ని అనుసరించి అంగన్‌వాడీలు, గురుకులాలు, వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించవలసి ఉందని, దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తే శిక్షార్హులు అవుతారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు నాగాబత్తుల శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం అల్లవరం మండలం గోడి గ్రామంలోని బాలయోగి బాలికల గురుకులాన్ని, బాలయోగి బాలుర గురుకులాన్ని సందర్శించి అక్కడి వంట గదులు, స్టోర్ రూమ్‌లు, విద్యార్థుల కొరకు తయారు చేసిన ఆహార పదార్ధాలను పరిశీలించారు.వంటగదిలో అపిశుభ్ర వాతావరణం నెలకొనడంతో వార్డెన్, ప్రిన్సిపాల్‌కు తగు సూచనలు చేయడం జరిగింది. గుడ్డు బరువు వుండాలని చిన్న గుడ్ల సరఫరాను అనుమతించకూడదని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అన్ని విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, వార్డెన్స్‌కు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో అల్లవరం మండల తహశీల్ధార్లు వి సత్యవతి, అమలాపురం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి సిహెచ్ వీరాస్వామి, ఎంఎస్ఓ పి నిత్యానంద్, ఎం సుభాష్‌బాబు, ప్రిన్సిపాల్ డి రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

## -రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు శ్రీనివాసరావు

అమలాపురం: పేదలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, ఆకలితో ఎవరూ చనిపోయే పరిస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో ఆహార భద్రతా చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చి పగడ్బందీగా ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు నాగాబత్తుల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం అమలాపురం జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఫుడ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆస్థిక హక్కు, విద్యా హక్కు మాదిరిగానే పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పొందే హక్కు కూడా ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలోను, గురుకులాల్లోను, వసతి గృహాలలోను పోషక విలువలతో కూడని ఆహారాన్ని అందించవలసిన బాధ్యత ఉందని, ఆహార భద్రతా చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆహారాన్ని అందించకపోతే శిక్షార్హులు అవుతారని, దీనికి సంబంధించి ఎవరైనా సరే మండల స్థాయిలో నోడల్ అధికారిగా ఉన్న మండల తహశీల్ధారుగాని, డిజిగ్నేటడ్ రిట్రసెల్ అధికారిగా ఉన్న జాయింట్ కలెక్టర్ -2కు కమిషన్ సభ్యులు తెలిపారు. ఫుడ్ కమిషన్‌కు జుడీషియల్ అధికారాలు ఉన్నాయని, ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వచ్చే క్రిమినల్ కేసులను ఆయా పరిదిలో ఉండే కోర్టుకు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి 40లక్షల రేషన్ కార్డులు ద్వారా పిడిఎస్ రైస్ అందిస్తోందని, నాణ్యతతో కూడిన గిద్దమసూరి రైస్ వసతి గృహాలకు, అంగన్‌వాడీలకు అందించడం జరుగుతోందని ఎక్కడైనా లోపాలున్నట్లు ఫుడ్ కమిషన్ గుర్తిస్తే ఆహార భద్రత చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషన్ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు. ఆసియా ఖండంలో చాలా దేశాలలో ప్రజలు రక్తహీనతతో బాధపడుతున్నారని వీరందరికీ పోషక విలువలతో కూడిన ఆహారం అందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్‌గా జైఆర్ పుష్పరాజ్ వ్యవహరిస్తున్నారని, వారితోపాటు మరో ఐదుగురు సభ్యులుగా నియమించండం జరిగిందని కమి షన్ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, మున్సిపల్ కౌన్సిలర్ యాళ్ళ నాగ సతీష్, అల్లవరం డిసి ఛైర్మన్ నిమ్మకాయల చెల్లయ్యనాయుడు, రంకి రెడ్డి సూర్య నారాయణమూర్తి, అమలాపురం ఎంఎస్ఓ పి నిత్యానంద్, బిసి అసిస్టెంట్ వెల్ఫేర్ అధికారి సిహెచ్ వీరా స్వామి, డివైఇఓ ఎం సుభాష్ బాబు, బత్తుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి గంటా మాతృమూర్తి పేరిట కర్రి అప్పలస్వామి ఆర్థిక సాయం



విశాఖపట్నం : సింహాచలం 72 వ వార్డు పరిధిలో బైక్ మెకానిక్ వృత్తి చేసుకుంటున్న టి చలపతిరావు(చంటి) గోశాలవద్ద రోడ్డు దాటుతుండగా కారు గుద్ది ఎముకలు విరిగి పోవటంతో ఆయినా ఇంటి వద్దే వైద్యం తీసుకుంటున్నారు ఆయన సతీమణి టి రమాకి 'ది అడివివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ' ఛైర్మన్ టిడిపి నాయకుల కర్రి అప్పలస్వామి మంత్రి గంటా శ్రీనివసరావు, భీమిలీ ఇంచార్జి విజయబాబు చేతులు మీదుగా మంత్రి గంటా మాతృ మూర్తి స్వర్గీయ గంటా నారాయణమ్మ జ్ఞాపకార్ధం 5 వేల రూపాయల ఆర్ధిక సాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా మంత్రి గంటా శ్రీనివాసరావు భాదిత కుటుంబాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట్ల కిరణ్ బాబు, యెర్ర వరం బాబు, మజ్జి సూరిబాబు. రాజనాల సత్తిబాబు, తాలాడ రాంబాబు, నరవల అప్పారావు పాల్గొన్నారు.

# నిరాహార దీక్షలో మండల వైయస్సార్ నాయకులు



ఆలమూరు : ప్రత్యేక హోదా కోరుతూ వైయస్సార్‌పార్టీ నాయకులు నియోజకవర్గస్థాయిలోని రావులపాలెంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలలో మద్ధతుగా మంగళవారం ఆలమూరు మండలం నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీక్షలలో కూర్చొన్న వారిలో మండల వైయస్సార్‌పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా ప్రభాకరరావు, కొల్లి నిర్మలకుమారి, పెదపళ్ల, పినపళ్ల ఎంపిటిసిలు ఏడిద మెహెర్‌ప్రసాద్, పాలింగి ఉమాదేవి, తోరాటి లక్ష్మణరావు, మోటిపల్లి వెంకన్న, జుత్తుగ శ్రీనివాసు వున్నారు. వీరికి మద్ధతుగా నామాల శ్రీనివాసు, నెక్కంటి బుజ్జి, పామర్తి శ్రీను, సంధిపూడి సర్పంచ్, యెరుబండి నాగమణి బుజ్జి, పెద్దింటి కాశీ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజానికి
# ఎమ్‌పిఎమ్ ట్రస్టు కృషి

### ఉచిత వైద్య శిబిరంలో ట్రస్టు చైర్మన్ డాక్టర్ మూర్తి



సాగర్‌నగర్ : ఆరోగ్యవంతమైన సమాజానికి ఎమ్‌పిఎమ్ ట్రస్టు కృషి చేస్తుందని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు మరియు ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పేర్కొన్నారు.

ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నగరపాలక సంస్థ పరిదిలో 100 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని, వీటికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మాధవధార సమీపంలోని 42వ వార్డు సామాజిక భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన వైద్య శిబిరాల ద్వారా 1200 మందికి దంత పరీక్షలు, 1500 మందికి కంటి వైద్య పరీక్షలు, 1000 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 1200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.

కాగా మంగళవారం 200 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 100 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 300 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకుడు సనపల సీతారాముంజనేయులు , ట్రస్ట్ నిర్వాహకులు, ఆళ్ల శ్రీనివాసు, దేవారెడ్డి , పాండు, లేళ్ళ కోటేశ్వరావు, పి.వి.రామారెడ్డి, శంకరావు, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ నంబర్‌వన్‌గా కిదాంబి శ్రీకాంత్!



న్యూఢిల్లీ: తెలుగుతేజం కిదాంబి శ్రీకాంత్ చరిత్ర సృష్టించనున్నాడు. ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య ఈ వారం విడుదల చేసే ర్యాంకింగ్స్‌లో శ్రీకాంత్ నంబర్‌వన్ ర్యాంక్‌ను కైవసం చేసుకోనున్నాడు. సోమవారం కామన్వెల్త్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీం విభాగంలో మలేషియాను 3-1తేడాతో భారత బ్యాడ్మింటన్ జట్టు చిత్తు చేసి స్వర్ణం కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. మూడు సార్లు ఒలింపిక్ రజత పతక విజేత లీ చాంగ్ వీకి షాకిచ్చిన కిదాంబి శ్రీకాంత్ ఈ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తాజా విజయంతో శ్రీకాంత్ దాదాపు నంబర్‌వన్ స్థానానికి చేరుకున్నట్లే. అయితే దీనికి సంబంధించి అధికారికంగా ప్రకటన విడుదల కావాల్సి ఉంది. మరో రెండు, మూడు రోజుల్లో ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య ర్యాంకింగ్స్‌ను విడుదల చేయనుంది. ప్రస్తుతం పురుషుల సింగిల్స్‌లో శ్రీకాంత్ 76,895 పాయింట్లతో ముందంజలో ఉన్నాడు. పురుషుల విభాగంలో తొలిసారిగా నంబర్‌వన్ ర్యాంకును కైవసం చేసుకున్న తొలి భారతీయుడిగా శ్రీకాంత్ నిలువనున్నాడు. గతంలో భారత షట్లర్ సైనా నెహ్వాల్ మహిళల విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకు కైవసం చేసుకుంది.

శ్రీకాంత్ గతేడాదే నంబర్‌వన్ ర్యాంకును సాధించుకునే వాడు. గాయం కారణంగా కొన్ని టోర్నీలకు దూరం కావడంతో ఈ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అంతకుముందు నాలుగు సూపర్ సిరీస్ టైటిళ్లు గెలుచుకొని శ్రీకాంత్ వరల్డ్‌నంబర్-2 ర్యాంకును సాధించాడు. ఒకే ఏడాది నాలుగు సూపర్ సిరీస్‌లు గెలుచుకున్న మొదటి భారత ఆటగాడిగా శ్రీకాంత్ చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

# ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా శోభా హైమావతి

### నేడు విశాఖలో ప్రమాణస్వీకారం




విజయనగరం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. బుధవారం ఉదయం విశాఖలోని ప్రధాన కార్యాలయంలో ఆమె ప్రమాణస్వీకారం చేస్తూ బాధ్యతలు చేపట్టనున్నారు. దశాబ్దాలుగా పార్టీకి చేస్తున్న సేవలకు ఆమెకు గుర్తింపు లభించింది. ఆమె అంకితభావాన్ని, పార్టీకి నిరంతరం అందించిన సేవలను, పార్టీ పటిష్టతకు చేసిన పోరాటాలకు ఫలితం చేకూరింది. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) డైరెక్టర్‌గా శోభా హైమావతిని నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న ఆమె అభిమానులు, అనుచరులు, టిడిపి శ్రేణులు, ముఖ్యంగా జిల్లా తెలుగుమహిళలు ఆనందోత్సాహాలకు గురవుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేతరుణంలో ఆమె పార్టీ పటిష్టతకు చేసిన కృషికి ఎప్పుడో గుర్తింపు రావాల్సిందని, ఇప్పటికైనా అధిష్టానం గుర్తించడం ముదావహమని ఎల్లడెలా అభిప్రాయం వ్యక్తమవుతోంది. 1999 నుంచి 2004 వరకు ఎస్‌కోట నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన తరువాత ఇప్పటివరకు ఆమెకు ఎటువంటి పదవి లభించలేదు. 2008లో విశాఖపట్నంలో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ పదవి వచ్చినట్టే వచ్చి, చివరి క్షణంలో చేజారింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీకి పునరుజ్జీవం పోసేందుకు అహర్నిశలూ శ్రమించారు. అందుకోసం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. మారిన రిజర్వేషన్ల కారణంగా ఎన్నికల్లో పోటీచేసే అవకాశాన్ని కూడా కోల్పోయారు. ఎస్‌కోట, అరకు స్థానాలకు పార్టీ ఇన్‌ఛార్జిగా వ్యవహరించి ఆయా స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు అవిరళ కృషి చేశారు. జిందాల్ భూపోరాటంలో పాల్గొని ఐదురోజులు కేంద్ర కారాగారంలో జైలుశిక్ష అనుభవించారు. జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలిగా సమర్థవంతంగా చేసిన సేవలు, పోరాట కార్యక్రమాలను గుర్తించిన టిడిపి అధినేత హైమావతి రాష్ట్ర తెలుగుమహిళా అధ్యక్షురాలిగా నియమించారు.

అప్పటినుంచి శోభా రాష్ట్రవ్యాప్తంగా తెలుగుమహిళలను ఉత్తేజితం చేస్తూ పార్టీ పటిష్టతకు, తెలుగు మహిళల చైతన్యానికి కృషి చేస్తున్నారు. అనేక ప్రజాందోళనల్లోనూ, ప్రత్యేక హోదా ఉద్యమాల్లోనూ చురుకుగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆమెను గుర్తించి ఏపీఈపీడీసీఎల్‌లో రాజకీయపార్టీ ప్రతినిధిని డైరెక్టర్‌గా నియ మించారు.

# 12, 13 తేదీల్లో ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల



అమరావతి: ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 12, 13 తేదీల్లో ఇంటర్ ద్వితీయ, మొదటి సంవత్సర పరీక్షా ఫలితాలు విడుదల చేయనున్నారు. ముందుగా ఇంటర్ సెకండియర్ ఫలితాలు విడుదలకానున్నాయి. 12న సాయంత్రం 3 గంటలకు రాజమండ్రి షల్టన్ హోటల్‌లో ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలను మంత్రి గంటా శ్రీనివాస్‌రావు విడుదల చేయనున్నారు. మరొసటి రోజు 13న మధ్యాహ్నం 12 గంటలకు వైజాగ్‌లోని ఆంధ్రా యూనివర్శిటీలో ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షా ఫలితాలను మంత్రి విడుదల చేయనున్నారు.

# బాలింతలు, పసిపిల్లల సంరక్షణ తప్పనిసరి



విజయనగరం : బాలింతలు, పసిపిల్లల సంరక్షణ తప్పనిసరి అని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత అన్నారు. విద్యావైజ్ఞానిక యాత్రలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ సిమ్లాలో పర్యటించారు. బాలింతలు, పసిసిల్లల సంరక్షణపై చర్చించారు. బాలింతలు, పసిపిల్లల సరంక్షణలో బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వడం నియమనిబంధనలు, కాన్పుకి కాన్పు తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇప్పించవలసిన టీకాలు, వ్యక్తిగత పరిశుభ్రత మొదలైన విషయాలపై సమగ్రంగా చర్చించారు. ఈ పర్యటనలో గజపతినగరం ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు, సాలూరు ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు స్పీకర్ కోడెల శివప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాకింగ్‌కు గురైన ఏయూ వెబ్‌సైట్

విశాఖపట్నం: ఆంధ్రా యూనివర్శిటీ వెబ్‌సైట్ మంగళవారం హ్యాక్ గురైంది. andhrauniversity.edu.in వెబ్‌సైట్ ఓపెన్ చేయగానే ఏవో సందేశాలు కనిపించడంతో వర్శిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇది పాక్ ఉగ్రవాదుల పనే అని ప్రచారం జరగడంతో యూనివర్శిటీలో ఒక్కసారిగా కలకలం రేగింది. దీంతో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఎవరో ఆకతాయిలే ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. విశ్వవిద్యాలయ సాంకేతిక సిబ్బంది వెబ్‌సైట్ హ్యాకింగ్‌కి గురికాకుండా ఫైర్‌వాల్స్ నిర్మించే పనిలో ఉన్నారని ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు వెల్లడించారు. గతంలోనూ ఈ తరహాలోనే వెబ్‌సైట్ హ్యాకింగ్‌కి గురైతే దానిని సరిదిద్దారు. మరోసారి హ్యాకింగ్‌కు గురికావడంతో వెబ్‌సైట్ తెరుచుకోక ఆన్‌లైన్ సేవలన్నీ స్థంభించిపోయాయి.

# మోదీ ఉన్నంత కాలం హోదా రాదు

### మోదీదీ కక్షసాధింపు చర్య - వైకాపావి దొంగ రాజీనామాలు

### అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి



అమరావతి: ప్రధానిగా నరేంద్ర మోదీ ఉన్నతకాలం ప్రత్యేక హోదా రాదని అన్నారు అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి. అలాగని నిరాశ చెందకుండా హోదా కోసం పోరాటం చేయాలని సూచించారు. మంత్రుల మీద సీబీఐ దాడులు జరంపుకోవాలనుకుంటే జరుపుకోవచ్చని సవాల్ చేశారు. మోదీది కక్ష్య సాదింపు చర్య అని.. ఆయన వల్ల రాష్ట్రానికి న్యాయం జరగదని జేసీ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు 29 సార్లు ఢిల్లీ వెళ్లినా మోదీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వైకాపా ఎంపీలు దొంగ రాజీనామాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని జేసీ దివాకర్‌రెడ్డి దుయ్యబట్టారు.

# మోదీతో కలిసి బాబు రాష్ట్రాన్ని ముంచారు

అమరావతి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సాహసోపేతమైన పాదయాత్ర చేశారని వైస్సార్ సీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు అన్నారు. చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకూ వైఎస్‌ఆర్ చేపట్టిన ప్రజాప్రస్థానం ఓ ప్రభంజనం సృష్టించిందని, ఆతరువాత ఆయన ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. 1476 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన వైఎస్‌ఆర్ వేల మందిని కలిశారని, అన్ని వర్గాల ప్రజల కష్టాలని స్వయంగా తెలుసుకున్నారని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిచించిన అనంతరం వాటిని పరిష్కరించారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజ్ రీయింబర్స్‌మెంట్, 108, 104 వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించకపోతే.. ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టేవారని తెలిపారు. గతంలో తొమ్మిదేళ్లలో చంద్రబాబు దారుణమైన పాలనను.. ఇప్పుడు నాలుగేళ్లుగా ప్రజలు చవిచూస్తున్నారని రాంబాబు విమర్శించారు. ఆరు వందల వాగ్దానాలు చేసిన చంద్రబాబు, వాటిలో పది కూడా అమలు చేయడం లేదని మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన బాబు, వారిలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చిన దౌర్భగ్యపు పరిస్థితిలో రాష్ట్రంలో ఉందని అన్నారు.

# సెమీఫైనల్స్‌కి చేరుకున్న భారత హాకీజట్టు..



గోల్డ్‌కోస్ట్: ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్‌లో జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్‌లో భారత హాకీ జట్టు తనదైన దూకుడు ప్రదర్శిస్తోంది. మంగళవారం మలేసియాపై జరిగిన హోరాహోరీ మ్యాచ్‌లో 2-1 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లోకి అడుగుపెట్టింది. పూల్ బీ పురుషుల హాకీ విభాగంలో జరిగిన నేటి మ్యాచ్‌లో... మూడింట రెండు గేమ్‌లు పైచేయి సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. భారత విజయానికి అవసరమైన రెండు పాయింట్లనూ హర్మన్‌ప్రీత్ సింగ్ ఒక్కడే సాధించడం విశేషం. మ్యాచ్ ప్రారంభమైన మూడో నిమిషంలోనే హర్మన్‌ప్రీత్ భారత్‌కు తొలి గోల్ సాధించిపెట్టగా... 16వ నిముషంలో మలేసియా ఆటగాడు ఫైజల్ సారి దీన్ని సమంచేస్తూ గోల్ సాధించాడు.

తర్వాత పలుమార్లు గోల్ దిశగా భారత్ వెళ్లినప్పటికీ తృటిలో అవకాశాలు తప్పాయి. చివరికి మూడో క్వార్టర్‌లో 44వ నిముషం వద్ద హర్మన్‌ప్రీత్ సాధించిన గోల్‌తో భారత్ పైచేయి సాధించింది. అనంతరం నాలుగో క్వార్టర్లో ప్రత్యర్థి జట్టుకు అవకాశం దక్కకుండా భారత్ స్థిరంగా ఆడడంతో.. మలేసియా చెమటోడ్చినప్పటికీ ఫలితం దక్కలేదు. కాగా రేపు జరిగే సెమీఫైనల్స్ మ్యాచ్‌లో భారత జట్టు ఇంగ్లండ్‌పై తలపడనుంది. మరోవైపు ప్రతిష్టాత్మక కామన్వెల్త్ క్రీడల్లో వరుసగా ఆరో రోజు భారత క్రీడాకారులు పతకాలతో దూసుకెళుతున్నారు. ఇప్పటివరకు 19 పతకాలు కైవసం చేసుకోగా.... అందులో 11 స్వర్ణాలు, 4 రజతపతకాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయి.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.**, Published and Printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com

మొదటి పేజీ తరువాయి

## భక్తులకు మధురానుభూతి కలిగే విధంగా అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లు

భక్తుల సంఖ్య పెరుగుతుందని అందుకు తగ్గట్టు ఏర్పాట్లు పెంచామన్నారు, 2017 లో ఫ్రీ క్యూ లైన్ 200రూాల 500రూా ల 1000 రూా ల వి ఐ పి మరియు 1000 రూ.ల వివిఐపి క్యూలైన్ల మొత్తం రన్నింగ్ ఫీట్ 28 వేలు కాగా ఈ సంవత్సరం 34300 రన్నింగ్ ఫీట్ కు క్యూ లైన్స్ పెంచామన్నారు దీనివలన మొత్తమ్ క్యూ లైన్స్ లో 22900 మంది భక్తులు వేచివుండేటట్టు ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. అంతేకాక భక్తులకు ఎండనుంచి రక్షణగా కొండపైన క్రింద కలిపి 280000 ఎస్ ఎఫ్ టి ఎం ఎస్ పెండాల్స్ మరియు బ్యాంబూ పెండాల్స్ 102000 ఎస్ ఎఫ్ టి ఏర్పాటు చేశామని భక్తులకు ఎండలో కాళ్ళు కాలకుండా 65000 ఎస్ ఎఫ్ టి కార్పెట్లను ఏర్పాటుచేస్తున్నాం అని శానిటేషన్ మెడికల్ డ్రింకింగ్ వాటర్ ఆర్ టి సి తో సమన్వయము చేసుకుంటూ వెళ్తారన్నారు, ఈ సంవత్సరం ప్రత్యేకముగా కంట్రోల్ రూమ్ పెట్టి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని భక్తులుకు గాని యితరులకు ఏ ఇబ్బంది వచ్చినా నంబర్ కి కాల్ చేస్తే ఆ శాఖ సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. అంతేకాకున్న కొనుగోలు చేసిన ప్రతి టికెట్ వెనకాల రూట్ మ్యాప్ దర్శనం టైమింగ్స్ ఏర్పాట్ల వివరాలు ముద్రిస్తున్నామని, ప్రతి జుంక్షన్లో రూట్లుతో కూడిన గ్లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరం భక్తులకు వివిద టిక్కెట్ల వివరాలు వేళలు ప్రోటోకాల్ వి ఐ పి వేళలు ఇతర సౌకర్యములు గూర్చి భారీగా ప్రచారం చేపట్టనున్నామన్నారు. భక్తుల రద్దీ ఇతర కారణాల దృష్ట్యా నీలాద్రి గుమ్మము నుంచి లఘు దర్శనం ఏర్పాటు చేశామని ప్రాటొకాల్ వీవీఐపీ లు కూడా లఘుదర్శనమ్ ద్వారా దర్శనంచేసుకొని సహకరించాలి అన్నారు

ప్రాటొకాల్ టైమ్స్ ఉ :5 నుంచి 6 వరకు మరల సా :4 నుంచి 5 వరకు .1000 రూా ల టిక్కెట్ ఉ :6 నుంచి 7:30 మరల 10 నుంచి 11:30 మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు

అలాగె దివ్యాంగులకు మ :12 నుంచి 2 గం వరకు దర్శనం కల్పిస్తామని వారికొరకు బ్యాటరీ కార్ మరియు మనిషిని తోడుగా దర్శనానికి ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు కొండపైకి క్రిందకి చేరవేయడానికి దేవస్థానం మరియు ఆర్ టి సి బస్సులూ 40 ఏర్పాటు చేశామని భక్తులకు ఉచితమని తెలిపారు. 1000 రూ.ల టికెట్ తీసుకున్నవాళ్ళకి క్రిందనుండి పైకి మినీ బస్ లలో కొండపైకి చేరవేస్తారన్నారు .మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి డాక్టర్ల బృందం 6 అంబులెన్సులు సిద్దంగా ఉండి భక్తులకు యే ఇబ్బంది కలగకుండాచూస్తారన్నారు. ఫైర్ సేఫ్టీ వెహికల్స్ యే అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సిద్దంగా ఉంటారన్నారు. డ్రింకింగ్ వాటర్ అవసరమైతే వాటర్ ట్యాంకర్లు స్టాండ్ బై ఉంచుతామని అన్నారు. శానిటేషన్ విధులలో దేవస్థాన సిబ్బంది తో పాటుగా జీవీఎంసీ 50 సిబ్బంది విధులు నిర్వహిస్తారని వొలంటీర్స్ యన్ జి ఓ స్ కి ట్రైనింగ్ యిచ్చి విదులు అప్పజెప్తామన్నారు . దేవస్థానం పోలిస్ శాఖ రెవిన్యూ డిపార్ట్మెంట్ జీవీఎంసీ కమీషనర్ జేసీ గార్ల సమన్వయంతో సూచనలు చేశామన్నారు.

### 130వ రోజుకు చేరుకున్న పాదయాత్ర

ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సలాం రహిమాన్ అధ్వర్యంలో ప్రార్థనలు చేసి జననేతకు ఆహ్వానం పలికారు. యాత్ర పొడవునా మహిళలు మంగళహారతులు ఇచ్చారు. ప్రజలు దారిపొడవునా మల్లెపూల వర్షం కురిపిస్తూ, డప్పు వాయిద్యాలు, చెక్క భజనలతో సందడిచేశారు. యువత ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ నినదించింది. ప్రత్యేక హోదా జగనన్నతోనే సాధ్యమని, ఆయన చేసే ఏ ఉద్యమానికైనా బాసటగా ఉంటామని యువత, మహిళలు నినదించారు. ప్రత్యేక హోదా సాధన కోసం ఎంపీ పదవికి రాజీనామాచేసి ఆమరణ దీక్ష చేపట్టిన వైఎస్సార్ సీపీ ఎంపీలకు తమ సంఘీభావం తెలిపారు.

1700 కిలో మీటర్లు పూర్తి

శేకూరు క్రాస్ నుంచి శనివారం ఉదయం పాదయాత్ర ప్రారంభమైంది. సంగం జాగర్లమూడి, అంగలకుదురు, సుల్తానాబాద్ మీదుగా తెనాలికి చేరింది. 11.4 కిలో మీటర్ల మేర పాదయాత్ర సాగింది. సుల్తానాబాద్ దాటిన తరువాత పాదయాత్ర 1700 కిలో మీటర్లు పూర్తికావడంతో అక్కడ రావి, వేప మొక్కలు నాటారు. దారిపొడవునా వందలాది మంది మహిళలు మంగళహారతులు ఇస్తూ గుమ్మడికాయలతో దిష్టి తీశారు. సంగం జాగర్లమూడి వద్ద వేమూరు నియోజకవర్గానికి చెందిన మహిళ భాను ప్రసాద్ అండ్ ఫ్రెండ్స్ ప్రత్యేకంగా వైఎస్సార్ సీపీ నవరత్నాలతో కూడిన ప్రభలను ఏర్పాటు చేశారు. కొల్లిపర మండలానికి చెందిన చెంచుల రామిరెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాల అంశాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేశారు. ఇవి రెండు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి.

### అందాల అమరావతి

జగ్గీవాసుదేవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును ప్రారంభించారు. ఇందులో పాల్గొనేందుకు దేశ విదేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నారాయణ, దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని నగరాన్ని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంతోషకరమైన నగరంగా తీర్చిదిద్దటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రపంచంలోని నివాస యోగ్యమైన, సంతోష నగరాలను స్ఫూర్తిగా తీసుకుని ఏపీ ప్రభుత్వం అమరావతి నగరాన్ని తీర్చిదిద్దటానికి తాజా సదస్సు ఉపయోగకరంగా నిలుస్తుందని సీఆర్‌డీఏ, ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

సంప్రదాయ వంటకాలు...

సదస్సుకు హాజరయ్యే అతిథులు, ప్రతినిధులకు తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలను అనుసరించి పలు వంటకాలను రుచి చూపించేలా మెనూకు రూపకల్పన చేశారు. కాకినాడ కాజా, విజయవాడ ఉలవచారు, గుంటూరు గోంగూర వంటి వంటకాలను మెనూలో చేర్చారు. ఆతిథ్యం అదరహో అనేలా వంటకాలు ఉంటాయని, దీని కోసం ప్రత్యేకంగా విశాఖపట్నం, బెంగళూరు నగరాల నుంచి వంట మనుషులను పిలిపించినట్లు నిర్వాహకులు తెలిపారు. అతిథులు ప్రశాంత వాతావరణంలో భోజనం తినేందుకు ప్రత్యేకంగా భోజనశాలను సిద్ధం చేశారు. దీన్ని పూర్తిగా శీతలీకరణ సౌకర్యంతో తీర్చిదిద్దారు. సదస్సుకు ఆర్కిటెక్టులు, డిజైనర్లు, ప్లానర్లు వంటి వారు రానుండటంతో తాత్కాలిక మరుగుదొడ్లను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దటం వంటివి ఆకర్షణగా నిలిచాయి. వీటిల్లోనూ ఏసీ సౌకర్యం కల్పించారు.

## అత్యంత శక్తిమంతమైన రైలింజన్

పర్యటనలో ఈ పరిశ్రమను మోదీ జాతికి అంకితం చేశారు. వీటితో పాటు ముజఫర్‌పూర్-సగౌలీ, సగౌలీ-వాల్మీకీనగర్ డబ్లింగ్ పనులకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. కతిహార్- దిల్లీ మధ్య తొలి రైలు చంపారన్ హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు.

స్వచ్ఛాగ్రహిలతో ప్రధాని ప్రసంగం

పర్యటనలో భాగంగా చంపారన్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల ముగింపులో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 20వేల మంది స్వచ్ఛాగ్రహిలను ఉద్దేశించి ప్రసంగించారు. గాంధీ సత్యాగ్రహ ఉద్యమాన్ని గుర్తుచేసుకున్నారు. బిహార్‌లో గతవారం 8.5లక్షలకు పైగా మరుగుదొడ్లను నిర్మించారని ఇదో గొప్ప విజయమని అన్నారు. ఇందుకోసం కృషి చేసిన స్వచ్ఛాగ్రహిలు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## కూలీల దుర్మరణం

చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఘటన సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ కారణంగానే వాహనం అదుపుతప్పి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. కాగా.. కూలీలంతా కర్ణాటకలోని బిజాపూర్ జిల్లా వాసులు. పుణెలో ఓ భవన నిర్మాణ పనులకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

యూపీలోనూ రోడ్డు ప్రమాదం..

ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖైరాగఢ్‌లోని జగ్నేర్ రోడ్డుపై రెండు వాహనాలు ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సోమవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ జీపును వేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు.

### బంగారు భారత్

35 పాయింట్లతో రజత పతకం దక్కించుకోగా.. మలేసియాకి చెందిన అలియా సజనా అజహారి 26 పాయింట్లు సాధించి కాంస్యంతో సరిపెట్టుకుంది. కాగా మంగళవారం హీనా సాధించిన స్వర్ణంతో భారత్ ఖాతాలో మొత్తం 11 బంగారు పతకాలు చేరినట్లైంది.

### రాజకీయ పార్టీలతో ఈసీ సమావేశం

ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున.. ఇంత తక్కువ సమయంలో కొత్తగా ఏర్పడబోయే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అని నేతలు సందేహం వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితా కూడా పారదర్శకంగా రూపొందించాలని ఎన్నికల కమిషనర్‌ను కోరారు. రాజకీయ పార్టీలు లేవనెత్తిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌నేత మర్రి శశిధర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, తెదేపానేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.





విశాఖ దక్షిణ నియోజక వర్గం కోలా గురువులు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం దరి నిరాహారదీక్షను నాల్గవ రోజు కొనసాగిస్తున్న వైకాపా సభ్యులు. మంగళవారం జాతీయ రహదారిని సైతం దిగ్బంధనం చేశారు. ప్రత్యేక హెూదాను తక్షణమే ప్రకటించాలని ధర్నా చేశారు. అవసరమైతే ప్రాణత్యాగానికైనా వెనుకాడేది లేదని వైకాపా ఎంపీల దీక్షకు మద్దతు తెలుపుతూ జాన్ వెస్లీ, గరిగిన గౌరి, దశమంతుల మాణిక్యాల రావు, కనక రెడ్డి తదితర కార్యకర్తలు, మహిళలు పేర్కొన్నారు.

## పెద్దాపురంలో ఎన్.టి.ఆర్. క్రీడా వికాశ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమం




పెద్దాపురం : రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూం మంత్రి చినరాజప్ప అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పాండవుల మెట్టవద్ద ఎన్‌టిఆర్ క్రీడా వికాశ కేంద్రం శంకుస్థాపన కార్యక్రమంలో చినరాజప్ప మాట్లాడుతూ పెద్దాపురం పట్టణాన్ని కార్పొరేషన్ స్థాయికి తీసుకురావడానికి నిరంతరం శ్రమిస్తున్నాని అందులో భాగంగా రోడ్లు వెడల్పు, ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాలు, 100 పడకల హాస్పిటల్, కమ్యునిటీహాలు, 3300 నూతన గృహాల నిర్మాణం, చెరువుల త్రవ్వకం, బస్‌స్టాండ్ నిర్మాణం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయబడతాయని అన్నారు. అందులో భాగంగానే ఈ క్రీడా కేంద్రం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.

క్రీడా శాఖామాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అన్ని వర్గాల, వయస్సుగల ప్రజలకు ఆరోగ్యం నిమిత్తం ఈ కేంద్రం ఉపయోగపడగలదన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తుంటే వైఎస్‌ఆర్‌సిపీ అడ్డుపడుతుందన్నారు. తెలుగుప్రజల మంచితనం, సహనాన్ని చేతకానితనంగా బిజెపీ చూస్తే సహించేదిలేదని రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజాసూరిబాబురాజు, ఎంపిపి గుడాల రమేష్, బొద్దు బంగారుబాబు, అధికసంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో హైవే దిగ్భంధం



పిఠాపురం : వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కత్తిపూడి - పామర్రు 214 జాతీయరహదారిపై రాస్తారోకో, బైఠాయించి హైవేను దిగ్భంధం చేశారు. ప్రత్యేకహోదా ఆంధ్రులహక్కు అని నినదించారు. తొలుత పిఠాపురం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హైవే నిర్భంధంతో సుమారు 2 గంటల పాటు ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది. అనంతరం పిఠాపురం చిన్నమాంబ పార్కు సెంటర్‌లో వైసిపి నాయకులు కార్యకర్తలు రిలేనిరాహారధీక్షలో పాల్గొని ప్రత్యేకహోదా కోసం నాలుగు ఏళ్ళుగా జగన్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేసి ప్రజాసంకల్పయాత్ర అలాగే ఎంపిల రాజీనామ, రిలేనిరాహరధీక్షలు చేసి ఢిల్లీలో ఉద్యమహోరు సాగిస్తూ దేశమంతటా ఆలోచింపచేసిన పోరాట యోధుడు జగన్‌అని కొనియాడారు. హోదా సాధించేవరకు ఈ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు.

జాతీయ రహదారిని నిర్భంధం చేసిన వైసిపి నాయకులను, కార్యకర్తలను పిఠాపురం పట్టణ ఎస్సై శోభన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వారిని పట్టణపోలీసు స్టేషన్‌కు తరలించి తదనంతరం వదిలిపెట్టారు.

## నేడే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు

ఆలమూరు : ఆలమూరు మండల పరిధిలో పలు అబివృద్ధి కార్యక్రమాలను ఈ నెల 11వ తారీఖున శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రారంభిస్తున్నారు. మూలస్థానం అగ్రహారం గ్రామంలో కాలువపై నూతనంగా నిర్మించిన వంతెన, పంచాయితీ భవనం, రెండు అంగన్‌వాడీ భవనాలు, అలాగే బడుగువానిలంక గ్రామంలో గ్రామపంచాయితీ భవనం, అంగన్‌వాడీ భవనం, మడికి గ్రామంలో పంచాయతీ భవనం, అంగన్‌వాడీ భవనాలను ఆయన ప్రారంభిస్తున్నట్లు, ఈ కార్యక్రమంలో అందరూ టిడిపి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా పాల్గొనవలసినదిగా టిడిపి మండల కార్యదర్శి రాయుడు సూరిబాబు కోరారు.

## వైసిపి ఆధ్వర్యంలో హైవే దిగ్భంధం

పిఠాపురం : వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కత్తిపూడి - పామర్రు 214 జాతీయరహదారిపై రాస్తారోకో, బైఠాయించి హైవేను దిగ్భంధం చేశారు. ప్రత్యేకహోదా ఆంధ్రులహక్కు అని నినదించారు. తొలుత పిఠాపురం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఆధ్వర్యంలో మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. హైవే నిర్భంధంతో సుమారు 2 గంటల పాటు ప్రయాణికులకు అసౌకర్యం కలిగింది. అనంతరం పిఠాపురం చిన్నమాంబ పార్కు సెంటర్‌లో వైసిపి నాయకులు కార్యకర్తలు రిలేనిరాహారధీక్షలో పాల్గొని ప్రత్యేకహోదా కోసం నాలుగు ఏళ్ళుగా జగన్ ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేసి ప్రజాసంకల్పయాత్ర అలాగే ఎంపిల రాజీనామ, రిలేనిరాహరధీక్షలు చేసి ఢిల్లీలో ఉద్యమహోరు సాగిస్తూ దేశమంతటా ఆలోచింపచేసిన పోరాట యోధుడు జగన్‌అని కొనియాడారు. హోదా సాధించేవరకు ఈ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. జాతీయ రహదారిని నిర్భంధం చేసిన వైసిపి నాయకులను, కార్యకర్తలను పిఠాపురం పట్టణ ఎస్సై శోభన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వారిని పట్టణపోలీసు స్టేషన్‌కు తరలించి తదనంతరం వదిలిపెట్టారు.

## రూ.10లక్షలతో సెంట్రల్ నర్సరీ అభివృద్ధి

నాతవరం : రూ.10లక్షలతో నాతవరం మండలంలోని పెడిమికొండ సెంట్రల్ నర్సరీని అభివృద్ధి చేయనున్నట్లు అటవీ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన సెంట్రల్ నర్సరీలో మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ టేకు, యూకలిప్టస్, జామి, సీతాఫలం, సరుగుడు జాతులకు చెందిన లక్షకు పైగా మొక్కలు పెంచుతున్నామన్నారు. వేసవిలో సైతం పుష్కలంగా నీరు అందుబాటులో ఉన్నందున మొక్కల పెంపకానికి అనుకూలంగా ఉందన్నారు. శిథిలమైన పైపులైన్ మరమ్మత్తులకు రూ.3లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆయన వెంట బీట్ ఆఫీసర్లు బంగారయ్య, అప్పారావు, చిన్న, అప్పలనాయుడు, రమణ ఉన్నారు.

## టీషర్ట్, జీన్స్ వదిలి.. సూటు, టై ధరించి..

### అమెరికా కాంగ్రెస్ కమిటీ ముందు హాజరైన జుకర్‌బర్గ్



వాషింగ్టన్ : ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌ను మనం ఎప్పుడూ టీషర్ట్, జీన్స్‌లోనే చూస్తాం. ఆయన ఎక్కడికి వచ్చినా, ఏ కార్యక్రమంలో పాల్గొన్నా అలాంటి దుస్తుల్లోనే కనిపిస్తారు. అయితే సోమవారం ఆయన తన వేషధారణను మార్చారు.

ఫేస్‌బుక్ డేటా దుర్వినియోగంపై అమెరికా శాసనకర్తలను జుకర్‌బర్గ్ క్షమాపణలు కోరారు. ఇందుకోసం సోమవారం ఆయన అమెరికా కాంగ్రెస్ కమిటీ ముందు హాజరయ్యారు. అయితే ఎప్పుడూ ధరించే టీషర్ట్, జీన్స్ కాకుండా ముదురు రంగు సూటు, ఊదా రంగు టై కట్టుకొని హాజరయ్యారు.

డేటా దుర్వినియోగం కాకుండా నియంత్రించేందుకు ఫేస్‌బుక్ కానీ, సంస్థ సభ్యులు కాని తగినంత కసరత్తు చేయలేదని అమెరికా కాంగ్రెస్‌కు వెల్లడించారు. ఇందుకు శాసనకర్తలను క్షమాపణలు కోరారు. తమ బాధ్యతకు సంబంధించి తగినంత విస్తృత దృక్పథాన్ని ఏర్పర్చుకోలేకపోయామని, అది పెద్ద తప్పేనని లిఖితపూర్వకంగా అందజేసిన వాంగ్మూలంలో అంగీకరించారు. మంగళ, బుధవారాల్లో కూడా ఆయన రెండు కాంగ్రెషనల్ కమిటీల ముందు హాజరు కానున్నారు.

## అరవాలి... వినకపోతే కరవాలి : సుప్రీంకోర్టు సీనియర్ జడ్జి

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యానికి న్యాయ వ్యవస్థ, మీడియా కాపలా కుక్కల వంటివని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసఫ్ అన్నారు. విజ్ఞాన యాత్ర కోసం దేశ రాజధానికి వచ్చిన కేరళ మీడియా అకాడమీ విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా, న్యాయ వ్యవస్థ కాపలా కుక్కల వంటివని, ఈ రెండు వ్యవస్థలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు అరవాలన్నారు.

యజమాని ఆస్తి ప్రమాదంలో పడినపుడు అరవాలన్నారు. యజమానిని అప్రమత్తం చేయడం కోసం అరవాలని చెప్పారు.